RNI : TGTEL / 25 / A4284


మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

రిపోర్టర్లు కావలెను
మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
నేషనలిస్ట్ వాయిస్
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 141 | 18 శనివారం, ఏప్రిల్ 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, కృష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు

● 131వ రాజ్యాంగ సవరణ బిల్లుకు దక్కని ఆమోదం ● అనుకూలంగా 278.. వ్యతిరేకంగా 211 ఓట్లు ● రాజ్యాంగ సవరణకు అవసరమైన మద్దతు కరవు ● ఐక్యతను చాటుకున్న విపక్ష ఇండి కూటమి ● ప్రధాని మోడీ పిలుపు నిష్ఫలం

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 నేషనలిస్ట్ వాయిస్**

మహిళా రిజర్వేషన్‌కు సంబంధించి రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయింది. లోక్‌సభలో సుదర్ఘ చర్చ అనంతరం బిల్లుపై జరిగిన ఓటింగ్‌లో మోడొంతుల మెజార్టీని సాధించలేకపోయింది. ఈ బిల్లుతో ముడిపడిన మూడు బిల్లులపై సుదీర్ఘ చర్చ అనంతరం శుక్రవారం సాయంత్రం ఓటింగ్ జరిగింది. 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్ర పాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై ఈ ఓటింగ్ జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఓటింగ్‌లో 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. బిల్లుకు అనుకూలంగా 278, వ్యతిరేకంగా 211 ఓట్లు పడ్డాయి. మొత్తం ఓటింగ్‌లో 489 మంది పాల్గొన్నారు. మహిళా రిజర్వేషన్ అమలు సవరణ బిల్లు అవసరమైన మెజారిటీ సాధించలేకపోయింది.

మిగతా 2లో...


## రాహుల్ గాంధీ ద్వంద్వ పౌరసత్వం

● బ్రిటన్ పౌరసత్వం కలిగి ఉన్నట్లు ఆరోపణలు
● విచారణకు ఆదేశించిన అలహాబాద్ హైకోర్టు

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 నేషనలిస్ట్ వాయిస్**



ద్వంద్వ పౌరసత్వం ఆరోపణలకు సంబంధించి లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని అలహాబాద్ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీనిపై విచారణ జరపాలని అక్కడి లఖ్‌నవూ బెంచ్ ఉత్తర్వులిచ్చింది. ఈ కేసు దర్యాప్తును ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని లేదంటే.. ఒక కేంద్ర దర్యాప్తు సంస్థకు అప్పగించాలని పేర్కొంది. రాహుల్ గాంధీ పౌరసత్వం అంశంపై కొన్నేళ్లుగా వివాదం నలుగుతూనే ఉంది. రాహుల్ గాంధీ బ్రిటన్ పౌరుడని, భారత పౌరసత్వాన్ని రద్దు చేయాలంటూ భాజపా నేత సుబ్రహ్మణ్య స్వామి, కర్ణాటకకు చెందిన భాజపా కార్యకర్త విఘ్నేశ్ శిశిర్ డిమాండ్ చేస్తున్నారు. బ్రిటన్‌లో నమోదైన ఓ కంపెనీకి రాహుల్ గాంధీ డైరెక్టర్, సెక్రటరీగా ఉన్నారని సుబ్రహ్మణ్య స్వామి కొంతకాలంగా చెబుతున్నారు.



# మహిళా సాధికారత కోసమే మా ప్రయత్నం

● ఉత్తర దక్షిణ పేరుతో విభజన సరికాదు ● ఈ దేశంలో అన్ని ప్రాంతాల వారికి సమాన హక్కులు ● మహిళా బిల్లును వ్యతిరేకిస్తామని చెప్పడం సరికాదు ● మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కుదరవు ● డీలిమిటేషన్‌తో ఎస్సీ,ఎస్టీ సీట్లు పెరుగతాయి ● వారి సీట్ల పెపును అడ్డుకోవడం సరికాదు ● లోక్‌సభలో చర్చకు సమాధానం ఇచ్చిన అమిత్ షా

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 నేషనలిస్ట్ వాయిస్**

లోక్‌సభలో 131వ రాజ్యాంగ సవరణ, డీలిమిటేషన్, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లులపై రెండ్రోజులుగా సుదీర్ఘ చర్చ జరిగింది. శుక్రవారం విపక్ష నేత రాహుల్ గాంధీ, తదితరులు మాట్లాడారు. సవరణ బిల్లును ఓడిస్తామని ప్రకటించారు. అనంతరం సభలో సాయంత్రం కేంద్ర హోంమంత్రి అమిత్ షా సమాధానం ఇచ్చారు. మహిళా సాధికారత కోసమే ఈ బిల్లులను తీసుకొచ్చామని, వచ్చే ఎన్నికల్లో వీటిని అమలు చేసేలా ముందుకెళ్తున్నామన్నారు. అయితే, ఇండి కూటమి సభ్యులు దీన్ని వ్యతిరేకించారని అన్నారు. మూడు బిల్లులపై సమగ్రంగా చర్చ జరిగింది. 130 మంది ఎంపీలు తమ అభిప్రాయాలు చెప్పారు. 56 మంది మహిళా ఎంపీలు మాట్లాడారు. మహిళా బిల్లును విపక్షాలు వ్యతిరేకించాయి. ప్రస్తుత లోక్‌సభ నియోజకవర్గాల జనాభాలో భారీ వ్యత్యాసం ఉంది. ఒకచోట 39లక్షల మంది ఓటర్లు ఉంటే మరోచోట 60 వేల మంది ఓటర్లు ఉన్నారు. ఒక ఎంపీ లక్షలాది మంది సమస్యలను ఎలా ఆలకించగలరని ఈ సందర్భంగా ప్రస్తావించారు. నియోజకవర్గాల ఓటర్ల సంఖ్యలో సమతుల్యతను సాధించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఎంపీ తన నిధులు సమర్థంగా వినియోగించుకునేందుకు ఇది తోడ్పడుతుంది. అందుకే ఈ రాజ్యాంగ సవరణకు ఉపక్రమించామని అమిత్ షా పేర్కొన్నారు.

# సమ్మె విరమిస్తున్నట్లు ప్రకటించిన ఆర్టిజన్లు

● విద్యుత్ శాఖ ఆర్టిజన్ల జేఏసీ ఛైర్మన్ సతీష్ రెడ్డి
● సిఎండితో చర్చలకు ఆదేశించిన డిప్యూటీ సీఎం

**హైదరాబాద్,ఏప్రిల్17 నేషనలిస్ట్ వాయిస్**



ట్రాన్స్కో సీఎం డి తో మా సమస్యల పై చర్చించేందుకు డిప్యూటీ సీఎం ఆదేశించిన నేపథ్యంలో వెంటనే సమ్మె విరమించాలని నిర్ణయించినట్టు ఆర్టిజన్ల జేఏసీ ఛైర్మన్ సతీష్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం ఉదయం హైదరాబాదులోని ప్రజా భవన్ లో ఆర్టిజన్ల జేఏసీ నాయకులు డిప్యూటీ సీఎంతో సమావేశమయ్యారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి ఉన్నతాధికారులతో చర్చలకు అనుమతించిన డిప్యూటీ సీఎంకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు ఆర్టిజన్ల జేఏసీ కన్వీనర్ సాయిలు ప్రకటించారు. ఉద్యోగులు ప్రజలను మెప్పించే పనులు చేయాలి, సమ్మెపై బ్యాన్ ఉన్నదని తెలిసి, వేసవిలో విద్యుత్తు డిమాండ్ పీక్ స్థాయిలో ఉంటుంది ఈ సమయంలో అకస్మాత్తుగా సమ్మెకు వెళ్లడం సరైనది కాదని డిప్యూటీ సీఎం తెలిపారు.

# భారత్ అంతర్గత వ్యవహారాల్లో జోక్యం తగదు

## పాక్‌ను హెచ్చరించిన విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 నేషనలిస్ట్ వాయిస్**

భారత అంతర్గత వ్యవహారాల్లో బయటివారు జోక్యం చేసుకోవద్దని విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్థాన్‌ను హెచ్చరించింది. డీలిమిటేషన్ బిల్లుపై పాకిస్థాన్ చేసిన వ్యాఖ్యలను తోసి పుచ్చింది. దేశానికి సంబంధించిన అంతర్గత విషయాల్లో చొరబడేందుకు చేసే యత్నాలను భారత్ ఎన్నటికీ సహించబోదని విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జయస్వాల్ పేర్కొన్నారు. దేశంలోని పరి పాలనా, శాసనపరమైన పక్రియలకు సంబంధించిన నిర్ణయాలు సార్వ భౌమత్వానికి సంబంధించిన విషయాలని.. వీటిలో ఇతర దేశాల జోక్యాన్ని సహించబోమన్నారు. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్(పీవోకే)లో నియో జకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు ఎన్నికల సంఘానికి అధికారం కల్పించే ఒక నిబంధన డీలిమిటేషన్ బిల్లు 2026లో ఉంది. ఈ నిబంధనపై పాకిస్థాన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. భారత్ ప్రవేశపెట్టిన ఈ డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబీ పేర్కొన్నారు.

# తలనొప్పి తెచ్చేలా రాహుల్ ప్రసంగం

## పార్లమెంట్‌ను హేళన చేసేలా ప్రవర్తన

## బిజెపి ఎంపి కంగనా రనౌత్ విమర్శలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్17 నేషనలిస్ట్ వాయిస్**

లోక్‌సభలో రాహుల్ గాంధీ ప్రసంగం వినడం తలనొప్పిగా మారిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాహుల్ ప్రసంగం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ, అసలు విషయాలను రాహుల్ పక్కనపెట్టి తన వ్యక్తిగత విషయాలు, బాల్యం ముచ్చట్లు చెప్పడం తనకు తనొప్పి కలిగించిందని అన్నారు. ఆయన ప్రసంగం ఒక న్యూసెన్స్‌లా ఉందని, స్పీకర్ కూడా పార్లమెంటరీ ప్రమాణాలకు లోబడే మాట్లాడాలని రాహుల్‌కు చెప్పారని అన్నారు. రాహుల్ ప్రవర్తన పార్లమెంటును హేళన చేసేలా ఉందని కంగనా రనౌత్ విమర్శించారు. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో డీలిమిటేషన్ బిల్లుపై విమర్శలు గుప్పించారు. ఇందువల్ల మహిళా సాధికారతకు ఒరిగేదేమీ ఉండదన్నారు.

# ప్రపంచానికి ఇరాన్ శుభవార్త

● హోర్ముజ్ జలసంధి తెరిచి ఉంటుందని ప్రకటన ● ఇరాన్ ప్రకటనతో భారీగా తగ్గిన ఆయిల్ ధరలు

**టెహ్రాన్, ఏప్రిల్17 నేషనలిస్ట్ వాయిస్**

ప్రపంచానికి ఇరాన్ శుభవార్త అందించింది. ర్మూజ్ జలసంధిని తెరిచి ఉంచి నట్లు ప్రకటించింది. ఇజ్రా యిల్, లెబనాన్‌ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ప్రకటనతో ప్రపంచవ్యాప్తంగా క్రూడాయిల్ ధరలు అమాంతంగా పడిపోయాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచ రవాణాకు కీలకంగా మారిన హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరుస్తున్నట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ ప్రకటించారు. కాల్పుల విరమణ ఒప్పంద కాలం ముగిసేవరకూ హోర్ముజ్ పూర్తిగా తెరిచి ఉంటుందని ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఇరాన్ తాజా ప్రకటనతో.. హోర్ముజ్ జలసంధిలో ఇకపై అన్ని వాణిజ్య నౌకలకు ప్రవేశం ఉంటుంది.

# ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన గురుకుల బిసి విద్యార్థులకు సన్మానం

## - మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్17 నేషనలిస్ట్ వాయిస్**



బీసీ గురుకులాల్లో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించాలని నిర్ణయించామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బీసీ సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని వ్యాఖ్యానించారు. శుక్రవారం తెలంగాణ సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , బీసీ గురుకులాల సెక్రెటరీ సైదులు, ఎండీ మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

# జాతీయ విపత్తును నివారించిన రోజు

● రాహుల్ నేతృత్వంలో విపక్షాలు ఐక్యత చాటాయి
● ఇందుకు సహకరించిన విపక్ష నేతలకు కృతజ్ఞతలు
● ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన సిఎం రేవంత్ రెడ్డి

**న్యూఢిల్లీ,ఏప్రిల్17 నేషనలిస్ట్ వాయిస్**



ఇవాళ జాతీయ విపత్తును నివారించిన రోజు అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాస్వామ్య శక్తులు, ప్రతిపక్షాలు కలిసి జాతీయ విపత్తును నివారించాయన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రం తీసుకొచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో రేవంత్‌రెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నేతృత్వంలో జాతీయ విపత్తును అడ్డుకున్నారు. దేశ చరిత్రలో సువర్ణదినంగా ఇవాళ గుర్తుండిపోతుంది. నల్ల బిల్లులను ఓడించేందుకు ఏకమైన మిత్రపక్షాల నేతలకు ధన్యవాదాలు అని రేవంత్‌రెడ్డి 'ఎక్స్'లో పోస్టు చేశారు. లోక్‌సభలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. విపక్ష నేతలందరూ ఏకమై ఒక 'జాతీయ విపత్తును' నివారించారని సీఎం ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి తన సందేశంలో ప్రధానంగా మూడు అంశాలను ప్రస్తావించారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఇది చిరస్థాయిగా నిలిచిపోయే ఒక మరపురాని రోజని సీఎం అభివర్ణించారు. లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి రావడంపై రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చిన బిజెపి ఎంపీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి

## ఎంపీ సూర్య ప్రసంగాన్ని తెలంగాణ బిజెపి ఎంపీలు అడ్డుకోకపోవడం సిగ్గుచేటు. -సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ఎందరో అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా, రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర విభజన గురించి భారత పార్లమెంటు సాక్షిగా పాకిస్తాన్ తో పోల్చిన భారతీయ జనతా పార్టీ పార్లమెంటు సభ్యుడు తేజస్వి సూర్య పార్లమెంటు సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేయాలని సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో బిజెపికి చెందిన ఎంపీ తేజశ్రీ సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ తో పోల్చి రాష్ట్ర ప్రజలను అవమానించారని,సూర్య మాట్లాడుతున్న సందర్భంగా పార్లమెంటులో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు మౌనంగా ఉండి ఆయన ప్రసంగాన్ని అడ్డుకోకపోవడం సిగ్గుచేటని, రాష్ట్రం కోసం ఆనాడు బిజెపి పోరాడిన విషయాన్ని మరిచిపోయారా అని, ఉద్యమకారులుగా పేరు ప్రఖ్యాతలు సంపాదించిన రఘునందన్ రావు, ఈటల రాజేందర్,బండి సంజయ్ కుమార్,కొండా విశ్వేశ్వర్ రెడ్డి లాంటి వారు ఆయన వ్యాఖ్యలపై తక్షణమే స్పందించకపోవడం దారుణమని శ్రీనివాస్ అన్నారు. గతంలో బీహార్ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోడీ లాంటి వారు కూడా తెలంగాణ రాష్ట్రంపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, పదేపదే రాష్ట్ర విభజన పై బిజెపి నాయకులు విమర్శలు గుప్పిస్తూ మాట్లాడడం చూస్తుంటే రాష్ట్రంపై వారికి ఏమాత్రం ప్రేమ లేదని అర్థమవుతుందన్నారు. తెలంగాణ ప్రాంతం అంటేనే పోరాటాల గడ్డ అని, నిజాం నవాబులను ఎదిరించి, ఈ ప్రాంతాన్ని దేశంలో విలీనం చేసిన చరిత్ర ఈ ప్రాంతానికి ఉందని, చరిత్ర తెలియకుండా దాన్ని వక్రీకరించి బిజెపి నేతలు పబ్బం గడుపుకుంటున్నారని, 60 ఏళ్లకు పైగా తెలంగాణ ప్రాంత ప్రజల చిరకాల కోరిక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని, వేలాదిమంది విద్యార్థులు యువకులు, ప్రజలు రాష్ట్రం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మ బలిదానాలు చేసుకొని,భారత రాజ్యాంగాన్ని అనుసరించి,రాష్ట్ర ఏర్పాటు బిల్లును ఆమోదింప చేసుకొని, రాష్ట్రాన్ని సాధించుకొని 16 సంవత్సరాలు అవుతున్నప్పటికీ తెలంగాణపై ఇంకా విషం చిమ్ముతున్న బిజెపి నేతలను రాష్ట్ర ప్రజలు ఉపేక్షించకూడదని శ్రీనివాస్ అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి రాష్ట్రం నుండి కేంద్రానికి పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ తిరిగి రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులను ఇవ్వకుండా, పునర్విభజన చట్టంలో పేర్కొన్న వాటిని అమలు చేయకుండా వివక్షత చూపుతున్నారని, వీటన్నింటినీ తెలంగాణ రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపీలు కల్లుండి చూడలేని కబోదిల్లాగా వ్యవహరిస్తూ మోడీ దగ్గర మోకరిల్లుతున్నారని శ్రీనివాస్ ఆరోపించారు. మతోన్మాద ముసుగులో పరిపాలన కొనసాగిస్తున్న బిజెపి నాయకులు పదేపదే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై చులకన చేసి మాట్లాడితే రాష్ట్ర ప్రజలు చూస్తూ ఊరుకోరని బిజెపిని రాష్ట్రంలో తరిమికొట్టక తప్పదని, తక్షణమే బిజెపి ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఉపసంహరించుకొని రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని, పార్లమెంట్ స్పీకర్ ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించి సూర్య పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.



# మనకోండూర్, వీణవంక మండలలో జాగృతిలోకి కొనసాగుతున్న చేరికలు

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

మనకోండూర్ మండల జాగృతి నాయకురాలు కొలిపాక గౌతమి ఆద్వర్యంలో అన్నారం గ్రామానికి చెందిన పలువురు మహిళలు మరియు వీణవంక మండలానికి చెందిన సీనియర్ నాయకులు ధర్మరెడ్డి లు ఈరోజు కవితక్క నాయకత్వం పట్ల విశ్వాసంతో తెలంగాణ జాగృతిలో చేరడం జరిగింది. వారికి జాగృతి జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ జాగృతి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఇరవై ఐదోవ తేదీన కవితక్క నాయకత్వంలో తెలంగాణ భవిష్యత్ ను మార్చే నూతన రాజకీయ పార్టీ ఆవిర్భావం సందర్భంగా మహిళలు గ్రామాల వారిగా కవితక్క నాయకత్వాన్ని బలపరిచే విధంగా ముందుకు వస్తున్నారని దానికి ఉదాహరణ ఈరోజు ఇంతా పెద్దఎత్తున చేరుతున్న మహిళలే నిదర్శనం అని వారు అన్నారు. ఈ రాష్ట్రంలో కేవలం కవితక్క ఒక్కతే ఈ ప్రభుత్వం మీద పోరాటం చేస్తుంది రేవంత్ రెడ్డి కేటీఆర్ మరియు హరిష్ రావు లు ముగ్గురు ఒక్కటేనని వాళ్ళు ఒక్కరికి ఒకరూ రక్షణగా ఉండుకుంటు వస్తున్నారని వారు అన్నారు ఇక భారతీయ జనతా పార్టీ ఎనిమిది మంది ఎంపిలు ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న మనకు పార్లమెంటులో ఒరిగింది ఎమి లేదు నిన్నాకు నిన్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఇండియా, పాకిస్థాన్ విభజనతో పోల్చడానికి తేజిస్వి సూర్యకు ఎంతా ధైర్యం ఉండాలి తెలంగాణ సాధన కోసం జరిగిన పోరాటాన్ని కించపరిచే విధంగా ఇక్కడి ప్రజల ఆకాంక్షలంటే అంత చులకనా. తెలంగాణ బీజేపీ ఎంపీలకు పౌరుషముంటే అతడు చేసిన వ్యాఖ్యలను ఖండించాలి అతడి పైన చర్యలు తీసుకోవాలని వారి అధిష్టానం మీద ఒత్తిడి తేవాలని వారు అన్నారు. బారతీయ జనతా పార్టీ పార్లమెంట్ సభ్యుడు తేజిస్వి సూర్యకు కానీ భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వానికి మొదటినుండి తెలంగాణ ప్రజల మీద విషపూరితమైన వైఖరితోనే ఉందని వారు అన్నారు. గతంలో కూడ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్ర ఎర్పాటును తల్లి బిడ్డను వేరుచేయడం లాంటిదే అని గతంలో పార్లమెంట్ సాక్షిగా అవమాన పరచిన విషయం కూడ మనకు తెలిసిందే అని వారు అన్నారు. తెలంగాణ ప్రజలకు భారతీయ జనతా పార్టీ వెంటనే క్షమాపణలు చెప్పాలి లేదా ఇక్కడి ప్రజల ఆగ్రహానికి గురి కాక తప్పదని జాగృతి జిల్లా అధ్యక్షులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బసవేణి రాజేందర్, బత్తిని సాగర్ కసుంబా మంజుల లతోపాటు జాగృతిలోకిరంగపేట సునీత, రాడ్డ రడిని, రొడ్డ లత, రొడ్డ లలిత, బత్తిల మనోహర్, దాసరి లత, కనకమ్మ, సంధ్య, ఆరెల్లి ఈశ్వరమ్మ, ఆరెల్లి కనుకలక్ష్మి, ఇప్పనపల్లి లక్షి, ఇప్పనపల్లి ఇంద్ర, కొలిపాక కనుకలక్ష్మీ, దాసరి శంకర లింగం తదితరులు ఉన్నారు.

# సిగాచి బాధితులకు హామీలు.. ప్రభుత్వ నాటకం! హరీష్ రావు

**పాటన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్:**



సంగారెడ్డి పాశమైలారంలోని సిగాచి పరిశ్రమ అగ్నిప్రమాదంలో 54 మంది కార్మికులు మరణించారు. ప్రమాద సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు వివేక్ వెంకటస్వామి, దామోదర్ రాజనర్సింహ మృతదేహాల సామీప్యంలో ఒక్కో కుటుంబానికి ₹1 కోటి పరిహారం ప్రకటించారు. అసెంబ్లీలో బట్టబయలయ్యే మోసం!అసెంబ్లీలో ప్రభుత్వం సమర్పించిన లిఖిత సమాధానం ప్రకారం, 54 బాధిత కుటుంబాలకు మొత్తం ₹24.51 కోట్లు మాత్రమే చెల్లించారు.- సగటున ఒక్కో కుటుంబానికి ₹45.40 లక్షలు అందాయి,అంటే ₹54.60 లక్షలు బకాయిగా మిగిలాయి మొత్తం ₹29.48 కోట్లు ఎగ్గొట్టారని హరీశ్ రావు ఆరోపించారు.యాజమాన్య మోసాలు.. ప్రభుత్వ అసమర్థత!సిగాచి యాజమాన్యం కోర్టులో ₹40-42 లక్షలు చెల్లించామని చెప్పింది, కానీ అందులో PF, ESI, లైఫ్ ఇన్సూరెన్స్‌లు కలిపి చూపించారు సొంత పరిహారం ₹25 లక్షలు మాత్రమే.ప్రభుత్వం యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం,ఎండీ అరెస్టు తర్వాత బెయిల్‌కు సహకారం చేయడం విమర్శకు గురయ్యాయి.భద్రతా నిర్లక్ష్యం.. సామూహిక హత్య!ఫ్యాక్టరీలో 818 న్యూ అనుమతికి 1777 న్యూ యంత్రాలు, సేఫ్టీ గార్డ్స్ లేకపోవడం, ఫైర్ చీూజ లేకపోవడం, డస్ట్ కంట్రోల్ సిస్టమ్ పనిచేయకపోవడం విచారణలో తేలింది.8 మంది కార్మికుల డెత్ సర్టిఫికెట్ల కోసం నెలలు తిప్పడం దారుణమని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

**హరీశ్ రావు డిమాండ్లు!**

యాజమాన్య ఆస్తులు రెవెన్యూ రికవరీ చట్టం కింద అటాచ్ చేసి, ₹1 కోటి పరిహారం చెల్లించాలి. PF, ESIతో సంబంధం లేకుండా పూర్తి హామీ నెరవేర్చాలని, బాధితులను మోసం చేయకూడదని సూచించారు.

# బిజెపి నాయకుడు రామకృష్ణారెడ్డి అనుమానస్పద మృతి పై సమగ్ర విచారణ జరిపించాలి

## - డీసీపీ రాజేష్ కు వినతి పత్రం అందజేసిన జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

**శంషాబాద్. ఏప్రిల్ 17. నేషనలిస్ట్ వాయిస్.**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ క్లస్టర్ 1 బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఇటీవల తన స్వగృహంలో అనుమానస్పద స్థితిలో మృతి చెందడం పై సమగ్ర విచారణ జరిపించాలని కోరుతూ శుక్రవారం లిరంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములుతో కలిసి వినతి పత్రం అందజేశారు. శంషాబాద్ జోన్ డిసిపి రాజేష్ ను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిసిపి రాజేష్ స్పందిస్తూ పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, వివిధ డివిజన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.




# త్రివేణి విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 17**

ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా, రోడ్డు భద్రత వారోత్సవాల కి సంబంధించి నిర్వహించిన వ్యాసరచన పోటీలలో త్రివేణి విద్యార్థులు వనీషా రెడ్డి, మెహక్ ముస్కాన్, సాకేత్ రామ్, లాస్య, చంద్ర సిద్ధార్థ్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు, ఈ సందర్భంగా స్థానిక ఆర్టీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, మరియు నగర మేయర్ పునుకొల్లు నీరజ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి వారిని.అభినందించారు.విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి శుభాకాంక్షలు తెలియజేశారు . పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో ఎప్పుడు అత్యుత్తమ ప్రతిభ ని కనబరుస్తారనీ తెలియజేశారు. విజేతలైన విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ స్వప్న, ముస్తఫా, తదితరులు అభినందించారు.







మొదటిపేజీ తరువాయి

# వీగిన మహిళా రిజర్వేషన్ బిల్లు


దీంతో మిగతా రెండు బిల్లులను వెనక్కి తీసుకుంటు న్నట్లు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు ప్రకటించారు. ప్రధాని మోడీ మనస్సాక్షిగా ఓటేయాలని పిలుపునిచ్చినా విపక్ష కూటమి తన బలిమిని చాటింది. ఒక్కరు కూడా అనుకూలంగా కలసి రాలేదు. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. లోక్‌సభలో మొత్తం సభ్యుల సంఖ్య 540. అంటే బిల్లు ఆమోదం పొందాలంటే కనీసం 360 మంది మద్దతు కావాలి. అధికార ఎన్డీఏ కూటమికి 292 మంది సభ్యుల మద్దతు ఉంది. అందువల్ల మరో 68 మంది మద్దతు అవసరం. మరోవైపు విపక్షాల బలం 233. వీరు కాకుండా స్వతంత్రులు, తటస్థ పార్టీలకు చెందిన వారు కలిసి 15 మంది ఉన్నారు. ప్రతిపక్ష సభ్యులు ఎక్కువ మంది గైర్హాజరైతే బిల్లు గట్టెక్కే అవకాశం ఉందని అధికార ఎన్డీఏ భావించింది. సాయంత్రం 6 గంటలకు లోక్‌సభలో హోం మంత్రి అమిత్‌షా ప్రసంగించాక, ఈ బిల్లులపై ఓటింగ్ జరిగింది. ఓటింగ్ సమయంలో ప్రధాని మోడీ కూడా సభలోనే ఉన్నారు.

# విద్యార్థులలో మనోధైర్యం నింపడం కోసమే మోడల్ ఎంసెట్

## - గజ్జెల శ్రీకాంత్ SFI జిల్లా కార్యదర్శి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

ఈరోజు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ ఈరోజు నుండి ఈ నెల 21 వరకు జరుగుతున్న పరీక్షలను కరీంనగర్ లోని ఆల్ఫోన్ డిగ్రీ కళాశాలలో మొదటి రోజు ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. ఈ పరీక్షకు ప్రముఖ విద్యావేత్త చుక్క రామయ్య గారు కన్వీనర్ గా వ్యవహరిస్తూ ప్రారంభించడం జరిగింది. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు వారిలోని భయాన్ని పోగొట్టి ధైర్యాన్ని నింపడం కోసం ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుంది. విద్యార్థులను సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేయడం జరిగింది. మొదటిసారి విద్యార్థులు రాసి సందర్భంలో చాలా భయం నాకు గుర్తై సరిగా పరీక్ష రాయలేకుండా ఇబ్బంది పడే అవకాశం ఉంటుంది, అలాంటి విద్యార్థుల కోసం ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుంది. ఎస్ఎఫ్ఐ నిరంతరం విద్యా రంగ సమస్యల పైన పోరాటాలు చేస్తూ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు భయాందోళన పోగొట్టడం కోసం ఇలాంటి పరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, నాయకులు సన్నీ, రాకేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.



# రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని నిరసన ప్రదర్శన

**శంషాబాద్. ఏప్రిల్ 17. నేషనలిస్ట్ వాయిస్**

రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం శంషాబాద్ తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు . రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన డిఎ. పిఆర్సి. హెల్త్ కార్డుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాయబద్ధంగా తమకు రావలసిన సౌకర్యాలను అందజేయకపోవడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రిటైర్డ్ ఉద్యోగులను వేధించడం ప్రభుత్వానికి సరికాదని దీనిపై స్పందించి వెంటనే తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగులు రాగూర్ శంకర్ సింగ్. చెన్నయ్య. తదితరులు పాల్గొన్నారు.




# కులగణన క లెక్కలు బట్టబయలు కోసం పోరాటం చేసిన తీన్మార్ మల్లన్న బీసీలకు 62% రిజర్వేషన్ ఎప్పుడు

**(నేషనలిస్ట్ వాయిస్) ఏప్రిల్ 17, పినపాక ప్రతినిధి.**



ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం,అంబేద్కర్ సెంటర్ నందు తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడు విలాసాగరం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం నిర్వర్తించడం జరిగింది తీన్మార్ మల్లన్న కుల గణాంకాల కోసం అంబేద్కర్ ఇచ్చిన హక్కుల్నినీ కాపాడుకునేందుకు 2024 లో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణాంక లెక్కలను ఎమ్మెల్సీ అయినప్పటికీ ప్రభుత్వాన్ని నిండు సభలో ఎన్నో సార్లు కుల గణాంకాల్ని అడిగి డిమాండ్ చేయడం జరిగింది. డెడికేట్ కమిషన్ లెక్కలు కావాలి ఎన్ని మరీ మరీ అడిగినా ఎందుకు ఇవ్వటం లేదు ఈ ప్రభుత్వాలు లెక్కలు కుక్కలకి కోళ్ళకి కూడా లెక్కలు ఉంటాయి మరి మనుషులకి లెక్కలు ఎందుకు ఇవ్వట్లేదు అని ఎన్నోసార్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఆ ఫలితంగా ఈరోజు ఈ యొక్క కులగణాంక లెక్కలను వెల్లడించడం జరిగింది అశ్వాపురం టిఆర్పి మండల అధ్యక్షుడు మాటల్లో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు 2011లో జనగణమన కుల గణాంకాలు కొనసాగించగా ఆ తరువాత 10 సంవత్సరాలకు ఒకసారి చేయవలసిన కుల గణాంకాలు ఇప్పటివరకు చేసి తేల్చకుండా 62% శాతం ఉన్న బీసీలను అనగదొక్కలన్న ఉద్దేశంతో మభ్యపెడుతూ వచ్చారు అంతకన్నా ముందు 1851లో బ్రిటిష్ కాలం నందు ప్రజా పాలన లు సులభతరాగా పాలన కొనసాగుటకు అప్పట్లోకులగణకం లు అప్పటి ప్రభుత్వాలు చేపట్టినారు తర్వాత పది సంవత్సరాలకు ఒకసారి గా చేస్తూ వస్తున్నారు కానీ మన తెలంగాణ ప్రభుత్వం 2011 తర్వాత కుల గణాంకాలు చేపట్టి బయటపెట్టడానికి వణికిపోయింది తెలంగాణ ప్రభుత్వం బీసీ ఎస్టీ ఎస్సీ మైనార్టీ ఆదరూ ఏకమైతే అగ్రకులాల ఆదిపత్యానికే ముప్పొస్తాదన్న కోణంలో ఇప్పటివరకు మభ్యపెడుతూ వచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నవారు వ్యవసాయ కూలీ మహిళా అధ్యక్షురాలు బయ్య లింగమ్మ మణుగూరు మండల అధ్యక్షురాలు మేకపోతుల రాజేశ్వరి అశ్వాపురం మండల ప్రధాన కార్యదర్శి సిద్ది కొండలరావు, మల్లెం ఈశ్వరమ్మ, ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి పక్కన డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టండి

## -డ్రైనేజీ పై ఉన్న ఆక్రమణలు తొలగించి నేషనల్ హైవే పైకి నీళ్లు రాకుండా చూడాలి

## -డిఈ రవి కుమార్ కి సమస్యను విన్నవించిన కార్పొరేటర్ ముని గడప పద్మ

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 17(నేషనలిస్ట్ వాయిస్):**

కొత్తగూడెం కార్పొరేషన్ రామవరం నుండి విజయవాడ వైపు వెళ్లే జాతీయ రహదారిపై డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్థానిక డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ విజ్ఞప్తి మేరకు డివిజన్లో ఉన్న సైడ్ డ్రైనేజీలు, కల్వర్టులు, కిన్నెరసాని మంచినీటి సమస్యను డిఈ రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే పక్కన సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ నుండి పాత డ్రైనేజీ మొత్తం పుడుకపోయి ఆక్రమణలకు గురై చిన్న వర్షం పడితే ఒక చెరువు లాగా జాతీయ రహదారి మారిపోతుందని అధికారులకు కార్పొరేటర్ వివరించారు. తక్షణమే ఈ రహదారి పక్కన డ్రైనేజీ నిర్మాణాన్ని చేపట్టాలని ఆమె కార్పొరేషన్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అలాగే మార్కెట్ వెనకాల ఒక 10 గృహాలకు సంబంధించిన ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తుల మేరకు సైడ్ డ్రైనేజీ నీరు బయటికి రాకుండా ఆక్రమణకు గురిచేసి ఒకవైపు మున్సిపల్ రూము, మరొకవైపు ప్రైవేట్ రూము కట్టడంతో డ్రైనేజీ నీరు ముగిరిపోయి పురుగులు పుట్టు కొచ్చి గృహాలకు వ్యాప్తిస్తున్నాయని తెలిపారు. తక్షణమే ఈ డ్రైనేజీ నీరు బయటకు వచ్చే మార్గాలను అన్వేషించాలని ఆమె అధికారులను కోరారు. ఈ సమస్యకు పరిష్కార మార్గం చూపించాలని ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఆక్రమణదారులకు నష్టం జరగకుండా ముందస్తుగా వారికి నోటీసులు అందించి కాలువ నిర్మాణాన్ని చేపట్టి జాతీయ రహదారిపై నీళ్లు నిలవకుండా చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన డిఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు ఆమె తెలిపారు. అలాగే డివిజన్లో 8 కల్వర్టుల నిర్మాణాన్ని చేపట్టాలని కిన్నెరసాని మంచినీటి పథకంలో ఏర్పడుతున్న అమంతురాలను అధిగమించి మంచినీటిని అందించాలని మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సైడ్ డ్రైనేజీని పరిశీలించిన వారిలో నాయకులు మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, ఏఈ శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ కలాం తదితరులు పాల్గొన్నారు.



# న్యాయమూర్తి ప్రేమలతకి సింగరేణి అధికారుల శుభాకాంక్షలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 17(నేషనలిస్ట్ వాయిస్):**

కొత్తగూడెం జిల్లా న్యాయమూర్తిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రేమలతని సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన అధికారులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. ఆమె తన పదవీకాలంలో న్యాయ పరిపాలనను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు న్యాయం మరింత చేరువ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం కోటిరెడ్డి, ఏజీఎం(సివిల్) సి.హెచ్. రామకృష్ణ, భూక్య తావుర్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## -కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ-రుద్రంపూర్‌లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం





**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 17(నేషనలిస్ట్ వాయిస్):**

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ అన్నారు. రుద్రంపూర్‌లోని సింగరేణి ఆర్ సి ఓ ఏ క్లబ్‌లో పోలీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డీఎస్పీ ఆది నారాయణ, కొత్తగూడెం ఏరియా జీఎం ఎం.షాలెం రాజు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా డీఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి పౌరుడి బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా చేయాలని సూచించారు. జీఎం శాలెం రాజు మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం సమాజ అభివృద్ధికి అవసరమని ప్రతి వ్యక్తి బాధ్యతాయుతంగా ప్రవర్తించడం ద్వారా భద్రతా ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా భావించి ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వహించిన పోలీస్ శాఖ అధికారులను ముఖ్యఅతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో 2 టౌన్ సీఐ ప్రతాప్, ట్రాఫిక్ ఎస్సై ప్రవీణ్ కుమార్, రుద్రంపూర్ సర్పంచ్ బానోత్ కేస్లీ ఇతర అధికారులు, ఆటో డ్రైవర్లు, పాఠశాల విద్యార్థులు, అప్రెంటిస్ వారు తదితరులు పాల్గొన్నారు.

# అక్షర దీప్తికి బ్యాంక్ చేయూత!

**ఏప్రిల్ 17 ఏర్గట్ల నేషనలిస్ట్ వాయిస్**

ఏర్గట్ల: ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యను ప్రోత్సహించే దిశగా కెనరా బ్యాంక్ ముందడుగు వేసింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకం కింద తడ్‌పాకల్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు యూపీయస్ సదుపాయంతో కూడిన నాలుగు కంప్యూటర్లను బ్యాంక్ అందజేసింది. ఈ కంప్యూటర్లను ఏర్గట్ల బ్రాంచ్ మేనేజర్ రాకేష్ రెడ్డి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మేనేజర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధునిక విద్యా వనరులు అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. గతంలో కూడా తమ బ్యాంక్ సియస్ఆర్ కార్యక్రమాల ద్వారా 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న ఎస్సీ, ఎస్టీ బాలికలకు స్కాలర్‌షిప్‌లు అందించినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విద్యా సహాయ కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. పాఠశాలలో కంప్యూటర్ల అందుబాటుతో విద్యార్థులకు డిజిటల్ లెర్నింగ్‌పై అవగాహన పెరిగి, సాంకేతిక నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావీద్ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల అభివృద్ధిలో కెనరా బ్యాంక్ వంటి సంస్థల పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. ఈ కంప్యూటర్ల వల్ల విద్యార్థులకు కంప్యూటర్ విద్య మరింత సులభంగా అందుబాటులోకి వస్తుందని హర్షం వ్యక్తం చేశారు కార్యక్రమం అనంతరం మేనేజర్ రాకేష్ రెడ్డిని పాఠశాల సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, రాములు, రవి, నవీన్, భూపతి, ఆనంద్, చక్రపాణి, దేవానంద్ గౌడ్, కృష్ణ ప్రసాద్, స్వప్న, విజయ తదితరులు పాల్గొన్నారు.





# ఎండల తీవ్రతలో ప్రజలకు చల్లని ఉపశమనం...

## రాగి జావా పంపిణీ....కులకచర్ల పోలీస్ సిబ్బంది....

**కులకచర్ల, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,17**

వేసవి ఎండలు మండిపోతున్న వేళ ప్రజలకు చల్లని ఉపశమనం కల్పించేందుకు కుల్కచర్ల పోలీస్ సిబ్బంది ముందుకొచ్చారు. స్థానిక పోలీస్ కానిస్టేబుల్ భూపాల్ రెడ్డి, హోమ్ గార్డ్ అంజిలయ్య కలిసి ప్రజలకు రాగి జావా పంపిణీ చేశారు. పట్టణంలో రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులు, కార్మికులు, సాధారణ ప్రజలకు చల్లటి రాగి జావాను అందిస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. మండే ఎండల్లో అలసటతో ఇబ్బంది పడుతున్న వారికి ఈ జావా ఉపశమనం కలిగించింది. ఈ కార్యక్రమంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ సామాజిక బాధ్యతను చాటుకుంటున్న పోలీస్ సిబ్బందిని పలువురు ప్రశంసించారు.



# పరిగి లో హైవేపై తెగిన విద్యుత్ తీగలు...

## భయాందోళనలో స్థానికులు....

**పరిగి, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,17**

పరిగి పట్టణంలోని నేషనల్ హైవే--163పై భరత్ పెట్రోల్ పంప్ సమీపంలో విద్యుత్ తీగలు తెగిపడి ప్రమాదకర పరిస్థితి నెలకొంది. విద్యుత్ స్తంభాల నుండి తెగిన తీగలు భూమికి అతి తక్కువ ఎత్తులో వేలాడుతూ ఉండటంతో అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. హైవేపై రాకపోకలు అధికంగా ఉండే ఈ ప్రాంతంలో, తెగిన తీగలు పక్కనే ఉన్న ఇనుప వస్తువులకు తగలడం, ఫుట్‌పాత్‌పై పడిపోవడం మరింత ప్రమాదకరంగా మారింది. ఎప్పుడైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు, ఏఈకు పలుమార్లు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని మండిపడుతున్నారు. తక్షణమే స్పందించి తెగిన విద్యుత్ తీగలను తొలగించి మరమ్మతులు చేయాలని, ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.




# చెరువులో ఈతకు వెళ్లి అదృశ్యం...

## ఎస్సై రమేష్ కుమార్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు...

**కులకచర్ల, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,17**



పరిగి మండలం హీరాపూర్ గ్రామానికి చెందిన వీరాపురం రామస్వామి (తండ్రి అనంతయ్య), ఎస్సీ మాదిగ, మధ్యాహ్నం ముజాహిద్‌పూర్ గ్రామ చెరువులో ఈతకు వెళ్లి కనిపించకుండా పోయినట్లు సమాచారం. ఈ ఘటనపై స్థానికుల ఫిర్యాదు మేరకు కుల్కచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రామస్వామి ఆచూకీ కోసం కుల్కచర్ల ఎస్సై రమేష్ కుమార్ ఆధ్వర్యంలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గాలింపులో కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్. ఆంజ నేయులు, కానిస్టే బుల్స్ భూపాల్ రెడ్డి, సాయిరాం, మొగులయ్య తదితరులు చెరువులోకి దిగి తీవ్రంగా శోధిస్తున్నారు. స్థానిక ప్రజలు కూడా సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రామస్వామి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

# అనంతసాగర్ గ్రామ పంచాయతీపై సమాచార హక్కు దరఖాస్తు...

## 5 వార్డ్ సభ్యురాలు బండి మంజుల....

**కులకచర్ల, నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి, ఏప్రిల్,17**



వికారా బాద్ జిల్లా కుల్కచర్ల మండలం లోని అనంతసాగర్ గ్రామ పంచాయతీ వ్యవహారాలపై సమగ్ర సమాచారం కోరుతూ సమాచార హక్కు చట్టం--2005 కింద దరఖాస్తు సమర్పించారు. గ్రామానికి చెందిన 5వ వార్డు సభ్యురాలు బి. మంజుల ఈ మేరకు పౌర సమాచార అధికారి (పి ఐ ఓ) మరియు పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు అందజేశారు. 2018 నుండి 2025 వరకు గ్రామ పంచాయతీకి సంబంధించిన అన్ని పరిపాలనా, ఆర్థిక, అభివృద్ధి పనుల వివరాలను ధృవీకరించిన పత్రాల రూపంలో అందించాలని ఆమె కోరారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వివరాలు, లబ్ధిదారుల జాబితా, బిల్లుల విడుదల, ఇళ్ల పూర్తి వివరాలు ఇవ్వాలని అభ్యర్థించారు. అలాగే గ్రామ పంచాయతీకి వచ్చిన ఆదాయం, ఫైనాన్స్ కమిషన్ నిధులు, పన్నుల ద్వారా వచ్చిన వసూళ్లు, బ్యాంకు ఖాతాల స్టేట్‌మెంట్లు సమర్పించాలని కోరారు. ఖర్చులకు సంబంధించిన వోచర్లు, బిల్లులు, గ్రామ పంచాయతీ కార్మికులకు చెల్లించిన జీతాల వివరాలు కూడా ఇవ్వాలని తెలిపారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు, మట్టి రోడ్డు మరమ్మతులు, స్మశానవాటిక నిర్మాణం, కాంట్రాక్టర్ల వివరాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే మాజీ సర్పంచ్ పదవీకాలం, బాధ్యతల మార్పిడి, పంచాయతీ కార్యదర్శుల వివరాలు కూడా కోరారు. గ్రామంలోని మంచినీటి సరఫరా వ్యవస్థపై ప్రత్యేకంగా సమాచారం కోరుతూ, బోర్లు, మోటార్లు, వాటి పనితీరు, నీటి పథకం నిర్వహణ, ఆదాయం, ప్రస్తుతం పనిచేయకపోవడానికి గల కారణాలు వెల్లడించాలని దరఖాస్తులో పేర్కొన్నారు. ఇక గ్రామసభల నిర్వహణ, తీర్మానాల నకళ్లు, భూముల మార్పిడి వివరాలు, పంచాయతీ ఆస్తులు, ట్రాక్టర్ మరమ్మతులు, పల్లె ప్రకృతి వనం, పాఠశాల మైదానం వంటి అంశాలపై కూడా పూర్తి వివరాలు ఇవ్వాలని కోరారు. సమాచార హక్కు చట్టం ప్రకారం రూ.10 రుసుము చెల్లించినట్లు తెలిపారు. చట్టం ప్రకారం 30 రోజుల్లోగా పూర్తి సమాచారం అందించాలని అధికారులను ఆమె కోరారు. ఈ దరఖాస్తు గ్రామ పంచాయతీ వ్యవహారాలపై పారదర్శకత పెంచే దిశగా కీలకంగా మారనుంది.

## అగ్నిప్రమాదం పై తక్షణమే స్పందించిన

## కౌన్సిలర్ ఉండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 17**



20 వ వార్డ్ లో మేరీ ఇమ్మాక్యులేట్ స్కూల్ దగ్గర ఒక చెట్టుకు మంటలు అంటుకొని అటు కరెంటు తీగలకు ఇటు ప్రయాణికులకు ప్రమాదకరంగా మారటంతో విషయం తెలుసుకున్న కౌన్సిలర్ ,వెంటనే కరెంటు డిపార్ట్మెంట్, ఫైర్ స్టేషన్ మున్సిపల్ కమీషనర్ వారిని సమన్వయము చేసుకొని సమస్యనుపరిష్కరించారు .ఈ కార్యక్రమంలో ,లైన్ ఇన్స్పెక్టర్ జార్జ్ , స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఏ. శ్రీనివాసరావు, ఫైర్ ఫైటర్ కె.వీరభద్రం మరియు ఫైర్ సిబ్బంది టి. అప్పారావు, పి. రాంబాబు, ఎన్ ప్రకాశరావు , మున్సిపల్ కమిషనర్ గురులింగం పాల్గొన్నారు. వెంటనే స్పందించిన ఫైర్ డిపార్ట్మెంట్ కరెంటు డిపార్ట్మెంట్ మున్సిపల్ డిపాట్మెంట్ లకు కౌన్సిలర్ ధన్యవాదాలు తెలియజేశారు.



## మొక్కజొన్న లు క్వింటా మద్దతు ధర రూ"లు 2400 కు కొనుగోలు చేయాలి

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

మొక్కజొన్నలు క్వింటా మద్దతు ధర2400 రూపాయలకు కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడుకు శుక్రవారం నాడు వినతి పత్రం ఇచ్చినట్లు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మద్ది రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. విజయవాడలోని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు ను కలుసుకొని ప్రభుత్వం రైతుల దగ్గర నుండి మొక్కజొన్నలు కొనాలని కోరుతూ వినతి పత్రం అందజేయగా దానిపై మంత్రి స్పందిస్తూ మొక్కజొన్న కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులు ప్రభుత్వం వద్ద లేవని, కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు కేటాయించమని అడుగుతున్నామని, కేంద్రం నుండి నిధులు, కొనుగోలుకు ఉత్తర్వులు వచ్చిన వెంటనే మొక్కజొన్నలను కొనుగోలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, కౌలు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.




## ఉద్యోగుల డిమాండ్ల సాధనకు నిరసన

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 17నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఉద్యోగుల డిమాండ్ల సాధనకై నిరసన కార్యక్రమం నిర్వహించారు. భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సి అమలు చేసి జీతభత్యాల్లో ఉన్న అసమానతలను తొలగించాలని కోరారు. అలాగే నెలలుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రత కోసం ఈహెచ్ఎస్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ఆసుపత్రుల్లో సరైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా సిపిఎస్ విధానం ఉద్యోగులకు నష్టం కలిగిస్తోందని పేర్కొంటూ, దాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని గట్టిగా డిమాండ్ చేశారు. ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం ఇది అత్యంత అవసరమని నాయకులు స్పష్టం చేశారు. నిరసన అనంతరం ఉద్యోగులు తమ డిమాండ్లతో కూడిన మెమోరండాన్ని శ్రీరాంపూర్ మండల తహసిల్దార్ రాముడు కు సమర్పించారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం చేయకూడదని, వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఎంఈఏ జిల్లా అధ్యక్షుడు రంగురవి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పట్టించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. జిపిఒఏటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి రామ్మూర్తి, పిఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షుడు ముంజాల హరికృష్ణ గౌడ్, ప్రధాన కార్యదర్శి కడారి నవీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అనుముల పోచయ్య, విక్రమ్ తదితరులు మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యతతోనే డిమాండ్లు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని, అవసరమైతే మరింత పెద్ద స్థాయిలో నిరసనలు చేపడతామని నాయకులు స్పష్టం చేశారు.



# "కృషితో నాస్తి దుర్భిక్షం"

# - నిత్య సేవలో కె.పి ధైర్యసాహసాల చరిత్ర

## కల్లూరు మండల యువకుడు కృష్ణ ప్రసాద్‌కు జాతీయ స్థాయి గౌరవం

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 17**

"కృషితో నాస్తి దుర్భిక్షం" అనే నానుడిని నిజం చేస్తూ కృష్ణ ప్రసాద్ తన జీవితం ద్వారా చూపించాడు. కష్టపడి పనిచేస్తే ఎలాంటి పరిస్థితులైనా అధిగమించవచ్చని, సేవకు ఎప్పుడూ విలువ ఉంటుందని ఆయన కథ చెబుతోంది. ప్రజల ప్రాణాలను కాపాడడం ఒక వృత్తి మాత్రమే కాదుడ అది ఒక బాధ్యత, ఒక అంకితభావం. ఆ బాధ్యతను నిబద్ధతతో, ధైర్యసాహసాలతో నిర్వర్తించిన వారికి సమాజం గౌరవం అందిస్తుంది. అలాంటి అరుదైన గౌరవం ఇప్పుడు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పాయపూర్ గ్రామానికి చెందిన యువ ఫైర్ సిబ్బంది గద్దె కృష్ణ ప్రసాద్‌కు దక్కింది. భారత ప్రభుత్వ హోంమంత్రిత్వ శాఖ పరిధిలోని డైరెక్టరేట్ జనరల్ ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్ & హోం గార్డ్స్ వారు తెలంగాణ రాష్ట్ర ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ విభాగానికి చెందిన సిబ్బందికి "బ్రోంజ్ డిస్క్ మరియు ప్రశంసాపత్రం" పురస్కారాలను ప్రకటించారు. దేశవ్యాప్తంగా అత్యుత్తమ విధి నిర్వహణ, ధైర్యం, సేవాభావం కలిగిన సిబ్బందికి ఈ పురస్కారం ప్రత్యేకంగా ప్రదానం చేస్తారు. ఈ పురస్కారానికి తెలంగాణ నుంచి ఎంపికైన 10 మంది సిబ్బందిలో కల్లూరు మండల వాసి కృష్ణ ప్రసాద్ తో పాటు ఖమ్మం నుండి వాగదాని రాంబాబు (ఫైర్ ఫైటర్ టెక్నికల్) ఉండటం ఖమ్మం జిల్లాకు గర్వకారణం.

### సాధారణ కుటుంబం నుంచి అసాధారణ ప్రయాణం

కృష్ణ ప్రసాద్ ఒక రైతు కూలి కుటుంబంలో జన్మించాడు. చిన్ననాటి నుంచే కష్టాలను చూసి పెరిగిన అతడు, జీవితంలో ఏదో సాధించాలని సంకల్పించాడు. ప్రభుత్వ పాఠశాలలోనే తన విద్యాభ్యాసాన్ని పూర్తి చేశాడు. 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు కల్లూరు ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ కాలేజీ, డిగ్రీ ఖమ్మంలోని ఎస్ఆర్ & బీజీఎన్ఆర్ కాలేజీల్లో చదివాడు. చదువుతో పాటు కష్టపడి ఎదగాలనే తపన అతనిలో ఎప్పుడూ కనిపించేది. 2011 ఆగస్టులో కానిస్టేబుల్ నోటిఫికేషన్ ద్వారా ఫైర్ సర్వీసులో చేరిన కృష్ణ ప్రసాద్, అప్పటి నుంచి తన వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా సేవగా భావిస్తూ ముందుకు సాగుతున్నాడు.

### ప్రమాదాల్లో ప్రాణాలను పణంగాడనిరంతర సేవా దృక్పథం

ఫైర్ సిబ్బంది అంటే ప్రమాదం ముందు అడుగు వేయాల్సినవారు. మంటలు ఎగసిపడుతున్నా, ప్రాణాలు సైతం పణంగా పెట్టి ముందుకు వెళ్లాల్సిందే. అలాంటి ఎన్నో క్లిష్ట సందర్భాల్లో కృష్ణ ప్రసాద్ తన ధైర్యాన్ని చాటుకున్నారు. 2012లో మధిర కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదం సమయంలో ఆయన విధుల్లో పాల్గొన్నారు. ఆ ఘటనలో సహచర సిబ్బంది ప్రాణాలు కోల్పోవడం ఆయనను తీవ్రంగా కలచివేసింది. అయినా వెనుకడుగు వేయకుండా సేవను కొనసాగించారు. 2013లో ముదిగొండలోని మిర్చి ఆయిల్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మంటలను అదుపులోకి తెచ్చే క్రమంలో ధైర్యసాహసాలు ప్రదర్శించారు. 2018లో ఖమ్మంలోని ఫర్నిచర్ షాప్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 12 మంది సిబ్బంది, 8 మంది కస్టమర్లు చిక్కుకుపోయిన సమయంలో వారిని రక్షించడంలో కీలక పాత్ర పోషించారు. ఇది అతని కెరీర్‌లో అత్యంత క్లిష్టమైన ఆపరేషన్‌గా గుర్తింపు పొందింది. 2022లో కల్లూరు ప్రధాన కేంద్రంలోని మెడికల్ షాప్‌లో జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కూడా ఆయన పాల్గొన్నారు. 2024లో వెలుగుమట్ల అర్బన్ పార్క్‌లో మంటలను ఆర్పడంలో చురుకుగా వ్యవహరించారు. అదే ఏడాది ఖమ్మం జిల్లాలో వచ్చిన వరదల సమయంలో ప్రజలను రక్షించేందుకు ఫైర్ సిబ్బంది చేసిన సేవల్లో ఆయన





కీలకంగా నిలిచారు. 2026లో మధిర కోల్డ్ స్టోరేజ్ ప్రమాదంలో కూడా తన అనుభవాన్ని వినియోగించి కీలక పాత్ర పోషించారు.

### సేవకు గుర్తింపుడ రాష్ట్రానికి గౌరవం

కృష్ణ ప్రసాద్ లాంటి సిబ్బంది వల్లే ఫైర్ సర్వీసులకు ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. ఆయన చేసిన సేవలను గుర్తించి ఈ జాతీయ స్థాయి పురస్కారం అందించడం అతని కృషికి న్యాయం చేసినట్లే. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ విభాగం డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, ఐపీఎస్ పురస్కార గ్రహీతలను అభినందించారు. ఈ గౌరవం సిబ్బందికి మరింత నిబద్ధతతో పని చేయడానికి, ప్రజల్లో అగ్ని భద్రతపై అవగాహన పెంచడానికి ప్రేరణగా నిలుస్తుందని పేర్కొన్నారు.

### డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌ల ప్రోత్సాహం - కుటుంబ సభ్యుల ఆనందం

డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్, స్టేషన్ ఫైర్ ఆఫీసర్‌ల ప్రోత్సాహం, మార్గదర్శకత్వంతోనే తాను ఈ జాతీయ స్థాయి పురస్కారం అందుకున్నానని కృష్ణ ప్రసాద్ తెలిపారు. తాను సాధించిన ఈ విజయంపై ఆయన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, సహచర సిబ్బంది, స్నేహితులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన యువకుడు తన కృషితో జాతీయ స్థాయి గౌరవం అందుకోవడం ఎంతో మంది యువతకు ప్రేరణనిస్తుందని కల్లూరు మండల వాసులు పేర్కొంటున్నారు. ప్రాణాలను కాపాడే వృత్తిలో ఉన్న ప్రతి సిబ్బంది ఒక నిజమైన హీరోనే. అలాంటి హీరోలలో ఒకరిగా నిలిచిన కృష్ణ ప్రసాద్ పేరు ఇప్పుడు రాష్ట్రం గర్వంగా చెప్పుకునే స్థాయికి ఎదిగినారు.

# ఖమ్మం గర్వం జాతీయ వేదికపై వి.ఆర్.కే వెంకట్రాజు కేశిరాజుకు జాతీయ వాగ్దేవి పురస్కారం

**హైదరాబాద్ / ఖమ్మం, ఏప్రిల్ 16:**




కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రదానం చేసిన "కందుకూరి వీరేశలింగం స్మారక జాతీయ వాగ్దేవి పురస్కారం" ఈ సంవత్సరం ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్, సామాజిక సేవకుడు వి.ఆర్.కే వెంకట్రాజు కేశిరాజుకు దక్కింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, జాతీయ తెలుగు సాహిత్య పరిషత్, తెలుగు భాషా చైతన్య సమితి, సాహితీజనా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా కోలకలూరి ఇనాక్ హాజరై మాట్లాడుతూ, వీరేశలింగం ఆలోచనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. సభాధ్యక్ష బాధ్యతలు కేశిరాజు రాంప్రసాద్ నిర్వహించారు. డా. వై. రమేష్ (ఐపీఎస్), బి. జయరామ్ రెడ్డి (ఐఏఎస్), డా. వినోద్ నరసింహారెడ్డి (ఐఏఎస్) తదితరులు పాల్గొన్నారు.పురస్కార గ్రహీతలుఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు "కందుకూరి వీరేశలింగం పంతులు " పురస్కారాలు ప్రదానం చేశారు.

### పురస్కార గ్రహీతలు:

పురాణం విజయదుర్గ, పి.వి.వి. రామరాజు, ఎన్. సిరోజినారావు, గుండా రామకృష్ణ, పి. పద్మావతి, ఎన్. శాంతి, గంటా మనోహర్ రెడ్డి, అల్లూరి రవివర్మ, రామకృష్ణ చంద్రశేఖర్, గజవెల్లి సత్యనారాయణ స్వామి, అబ్బాల శ్రీనివాసరావు, గతల శామ్యూల్ రాజు, చంద్రబోస్ శ్రీనివాస్, చెడుకు మహేశ్వర్ శర్మ, రాధాకుసుమ, బొల్ల రామమోహన్, తుపాకుల శ్రీనివాస్,



వడ్డమాను మురళీమోహన్, తురగా రామకృష్ణ, కేశిరాజు హరినాథ్ బాబు, కేశిరాజు వెంకట్రాజు ఖమ్మం, డా. మునిరాజు నాయుడు, ఆచార్య యెదిడి వెంకట సుబ్రహ్మణ్యం. సేవా ప్రస్థానంవి.ఆర్.కే వెంకట్రాజు కేశిరాజు ఖమ్మం కేంద్రంగా వి ఆర్ కే టెక్నాలజీస్, వి ఆర్ కే సర్వీసెస్, వి ఆర్ కే న్యూస్, సంకల్ప సిద్ధి మీడియా, సంకల్ప సిద్ధి న్యూస్ మీడియా ఏజెన్సీ వేదికల ద్వారా సమాజానికి అవగాహన కల్పిస్తున్నారు.తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా, ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నారు.ప్రకృతి పరిరక్షణ, రోడ్డు భద్రత, ప్లాస్టిక్ నియంత్రణ, ఆరోగ్య అవగాహన, మహిళా సాధికారత, సైబర్ భద్రత, యువతకు మార్గదర్శకత్వం వంటి రంగాల్లో ఆయన చేపట్టిన కార్యక్రమాలు విశేష స్పందన పొందుతున్నాయి. స్ఫూర్తిదాయక సందేశం "సేవే నా ధర్మండ సమాజ శ్రేయస్సే నా లక్ష్యం" అనే నమ్మకంతో ఆయన పనిచేస్తున్నారు.

# కవిత రాజకీయ పార్టీ ప్రకటన సభను విజయవంతం చేద్దాం రండి

## తెలంగాణ జాగృతి బీసీ సంఘం అధ్యక్షులు ఎత్తరి మారయ్య పిలుపు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17(నేషనలిస్ట్ వాయిస్ ):**

మేడ్చల్ జిల్లా మునిరాబాద్ లోని అద్వైయ కన్వెన్షన్ లో ఈనెల 25న ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేయనున్న రాజకీయ పార్టీ ప్రకటన సమావేశానికి రాష్ట్ర ప్రజలు మహిళలు యువకులు బిసి సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జాగృతి బిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎత్తరి మారయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. ఇన్నాళ్లు అవకాశాలు లేక వెనుకబడిన మహిళా స్వరం ఇప్పుడు గర్జించబోతోంది! ఇంటి బాధ్యతలను భుజాన వేసుకుని,కుటుంబాన్ని కాపాడే ఆడబిడ్డడ రాష్ట్రాన్ని కూడా అదే ప్రేమతో, అదే నిబద్ధతతో ముందుకు నడిపించగలదు. మహిళల కోసం, మహిళలతో, మహిళల చేతుల్లో ఒక కొత్త రాజకీయ దిశ మొదలవబోతోంది. ఇన్నాళ్లు "అవకాశం ఇవ్వలేదు" అని బాధపడిన రోజులు పోయాయి. ఇకపై "అవకాశం తీసుకుంటాం" అని చెప్పే సమయం వచ్చింది! ఉమ్మడి రాష్ట్రం చరిత్రలో మహిళా ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలే లేకుండేను. మహిళా రిజర్వేషన్ కోసం నిరంతరం పోరాడిన కవిత నాయకత్వంలో తెలంగాణ ఒక కొత్త ఆశ, ఒక కొత్త దారిని చూడబోతున్నది. ఒక ఆడబిడ్డ ముందుకు వస్తేడ ఒక కుటుంబం మారుతుంది. వేల మంది ఆడబిడ్డలు ముందుకు వస్తేడ ఒక రాష్ట్రం మారుతుంది! అందుకేడ ఆడబిడ్డలారా, లేవండిడ కదలండిడ ముందుకు రండి! మీ గళం మీ హక్కుడ మీ నాయకత్వం తెలంగాణ భవిష్యత్తు! తెలంగాణ తొలి మహిళా ముఖ్యమంత్రిగా కవిత కావాలంటే మహిళాశక్తి ముందుకు తరలిరావాలి. ఏప్రిల్ 25న మునీరాబాద్, మేడ్చల్ లో అద్వయ కన్వెన్షన్ లో జరిగే కొత్త రాజకీయ పార్టీ ప్రకటన కార్యక్రమానికి తరలిరండి తెలంగాణలో ఆడబిడ్డలా బలం ఏంటో చూపించండి అని పిలుపునిచ్చారు.



# ఖమ్మం ఐడీఓసీలో నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగుల భారీ నిరసన

- పెండింగ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

టీజీఈజేఏసీ డిమాండ్

- ఉద్యోగుల ఐక్యతకు ఖమ్మం వేదిక...

ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం హెచ్చరిక

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 17**

ఖమ్మం జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) ఆవరణలో ఈ రోజు మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సంయుక్త వేదిక టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేసిన నేపథ్యంలో, ప్రభుత్వ దృష్టికి ఉద్యోగుల ఆవేదనను తెలియజేసేందుకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా టీజీఈజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యలపై పలుమార్లు వినతిపత్రాలు సమర్పించి నప్పటికీ ఇప్పటివరకు సరైన స్పందన రాకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రంలోని సుమారు 15.25 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పరిపాలన సమర్థవంతంగా సాగాలంటే ఉద్యోగుల సంక్షేమం అత్యంత కీలకమని, ఉద్యోగులు ప్రభుత్వ అభివృద్ధికి ప్రధాన భాగస్వాములని పేర్కొన్నారు. ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి సరైంది కాదని, సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు ఇవే:**

పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ వెంటనే ప్రకటించి అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు విడుదల చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ అమలు చేయాలి. ఉద్యోగులు, పెన్షనర్లకు మెరుగైన వైద్యం అందేలా ఈహెచ్ఎస్ / ఆరోగ్య కార్డుల సమస్యలు పరిష్కరించాలి. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. కన్వీనర్ కొంగర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకమని, అలాంటి ఉద్యోగుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలని, న్యాయమైన హక్కుల సాధన వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మంలో జరిగిన నిరసన కార్యక్రమానికి ఉద్యోగుల నుంచి వచ్చిన విశేష స్పందన రాష్ట్ర ప్రభుత్వానికి గట్టి సందేశమని నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల ఐక్యతే తమ బలం అని, ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు భారీ సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ






సందర్భంగా ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ కుమారి శ్రీజ కి టీజీఈజేఏసీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘ నాయకులు కొణిదెన శ్రీనివాస్,జెడ్. ఎస్. జైపాల్, సునీల్ రెడ్డి,మోదుగు వేలాద్రి, పారుపల్లి నాగేశ్వరరావు, ఎస్.కె రంజాన్, కట్ట శేఖర్, రంగారావు,ఎలమద్ది వెంకటేశ్వర్లు, మేదరమట్ల సుబ్బయ్య, వేణు, వెంగళరావు, అలీ,పరిష పుల్లయ్య, యర్రా రమేష్,తాళ్లూరి శ్రీకాంత్, డా విజయ్ కుమార్, కోణార్,పెద్దినేని రాధాకృష్ణ,ప్రసాద్,గోపి, బిక్కు,రాజేష్, వెంకటేశ్వర్లు,కొమరగిరి దుర్గాప్రసాద్, వల్లపు ఎంకన్న, అస్లాం ఖాన్, బిక్కు, వెంకటరమణ, కోడి లింగయ్య, రమణ యాదవ్, కృష్ణార్జున రావు,లలిత కుమారి, విజయ, మృదుల, రాధికా రెడ్డి,కోటపాటి రుక్మారావు, దిలీప్ కుమార్, శంకర్, విక్కిరాల శ్రీనివాస్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించండి

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

సత్యాల పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చావా సతీష్ ,ఉపాధ్యాయులు నర్రెడ్ల కృష్ణారెడ్డి అధ్యాపక బృందం ఆధ్వర్యంలో రాజుల పాలెం గ్రామంలో బడిబాట నిర్వహించారు. గ్రామంలో ఇల్లు ఇల్లు( డోర్ టు డోర్) తిరిగి తమ పిల్లలను( విద్యార్థులను) ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ప్రైవేటు పాఠశాలల్లో పిల్లలకు విద్య కొనాలని, ఆర్థికపరంగా ఖర్చు ఎక్కువ అవుతుందని, అనుభవము లేని, విద్యార్థులకు సమగ్ర విద్య నేర్పలేని ఉపాధ్యాయులు ఉంటారని, అందువలన ప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యత కలిగిన విద్య విద్యార్థులకు లభించదని అధ్యాపక బృందం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత విద్య. ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం, అనుభవం ఉన్న, నిపుణత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాలు ప్రభుత్వ పాఠశాల అందిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులకు విశదీకరించి ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించవలసిందిగా కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల లో తమ పిల్లలను చేర్పించడానికి సుముఖత చూపించారు.



# యువజన కాంగ్రెస్ చలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీగా తరలిరండి

- యువజన కాంగ్రెస్ శ్రేణులకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వేజెండ్ల సాయికుమార్ పిలుపు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 17**

ఏప్రిల్ 18వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ధర్నా చౌక్ లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న మహాధర్నా కార్యక్రమానికి జిల్లాలోని యువజన కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా యువజన కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు వేజెండ్ల సాయికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశంలో మోడీ నాయకత్వంలోని ఎన్ డి ఏ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి భారతదేశంలో యువకులు, కార్మికులు, కర్షకులు రోడ్డున పడ్డారని, శుక్రవారం ఈ దేశానికి వెన్నుముక అయినటువంటి రైతుల పొట్ట కొట్టి, వారిని రోడ్లపైకి లాగే విధంగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో చీకటి ఒప్పందాలు చేసుకొని అమెరికా యొక్క వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాల ఎత్తివేసారని, దీనివలన భారతదేశంలో రైతుల తీవ్రంగా నష్టపోతున్నారని, భారత్ అమెరిక చేసుకున్న ఇండో అమెరికన్ డీల్ ను వ్యతిరేకిస్తూ శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ఉన్న ధర్నా చౌక్ లో వేలాదిమంది యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సాయికుమార్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు వైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాల గంగాధర్ జిల్లా యువజన కాంగ్రెస్ సోషల్ కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ.అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ జంగం రాజేష్ అంబటి ఈశ్వర్ చల్లగుండ్ల సాయితేజ కొణిజర్ల మండలం అధ్యక్షుడు ముత్తారం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పంది రాజు గౌడ్ బెజ్జం నవీన్ వై.సతీష్ ,రఘురాం,రామకృష్ణ,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు




# ఉద్యోగ ఉపాధ్యాయ,పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి - తెలంగాణ ఉద్యోగుల జేఏసీ డిమాండ్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఏప్రిల్ 17**

యాదాద్రి భువనగిరి జిల్లా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి అని కోరుతూ తెలంగాణ ఎంప్లాయిస్ జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున ఆర్డీఓ భువనగిరి కి వినతి పత్రం అందజేశారు. న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి. రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టాక కొన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి. అయినప్పటికీ మిగతా ఎన్నో సమస్యలు అలాగే పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇవే కాకుండా న్యాయబద్ధమైన డిమాండ్లు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ఇదే విషయాన్ని వివిధ రూపాలలో సీఎస్,ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అయినప్పటికీ వారి నుంచి ఆశించిన స్థాయిలో స్పందన రాలేదు. దీంతోనే పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో ఆర్డీఓ భువనగిరి కి వినతిపత్రము ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి. హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ,ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ)నాయకులు పి.రాధ




తహసిల్దార్స్ అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు,ఆర్ ఉమా తెలంగాణ జిల్లా అధ్యక్షురాలు.కె శ్రీధర్ తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం,స్టేట్ కన్వీనర్,పి ఇందుమతి తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయ సంఘం, భువనగిరి పట్టణ అధ్యక్షురాలు, వనం వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు,పి రవి కుమార్ తహసిల్దార్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్, ముఖ్య నాయకులు లోకేందర్ రెడ్డి,సైదా. సాహెబ్,కల్యాణ్,ప్రణయ్,గుర్రాల బాలకృష్ణ రాష్ట్ర కోశాధికారి జిపిఓలు. అసోసియేషన్,కె శ్రీనివాస్. జిపిఓ లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు,బి కల్పన ఘాఖా మండల కార్యదర్శి, బి రాఘవ రెడ్డి,పి సంతోష్ TPUS జిల్లా కోశాధికారి, కిరణ్ కుమార్ ,TPUS మండల అధ్యక్షులు,జిపిఓ లు మరియు TGRSA నాయకులు ఇస్తారీ, మల్లేష్,శ్యామలత,ఝాన్సీ, సరస్వతి,పాండు,వివేకా, అనిల్,నవీన్,భాను,రాజు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండాకాలం జాగ్రత్తలు తెలియజేయాలి

- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17**

సిరిసిల్ల అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రం ఆకస్మిక తనిఖీ ఎండాకాలం నేపథ్యంలో ఆసుపత్రికి వచ్చే జాగ్రత్తలు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ నగర్ అర్బన్ ఆరోగ్య వైద్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ల్యాబ్, ఇన్ పేషెంట్ వార్డ్, వ్యాక్సిన్లు, ఓపీ రిజిస్టర్ పరిశీలించి.. సూచనలు చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. రోజు ఎంత మంది పేషెంట్లు వస్తున్నారో అని అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల రిజిస్ట్రేషన్, టీకాలు, మందుల పంపిణీపై ఆరాతీశారు. పలువురు పేషెంట్లతో మాట్లాడి .. వారి అనారోగ్య సమస్యలను తెలుసుకున్నారు. .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఎండాకాలం నేపథ్యంలో ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయాలని పేర్కొన్నారు. మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. పరిశీలనలో వైద్యురాలు రేణుక, సిబ్బంది తదితరులు ఉన్నారు.



# విద్యుత్ వినియోగదారులకు కొత్త సర్వీసుల మంజూరు కొరకు సరళమైన సర్వీస్ లైన్ ఛార్జీల విధానం - ఎస్ ఈ వెల్లడి

**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్**

తెలంగాణ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి జారీ చేసిన రెగ్యులేషన్ నం. 1 ఆఫ్ 2026 ప్రకారం, విద్యుత్ వినియోగదారులకు మరింత సులభతరం, పారదర్శకత కలిగించే విధంగా కొత్త సర్వీసుల కొరకు సర్వీస్ లైన్ ఛార్జీల (రూజ) విధానాన్ని అమలులోకి తీసుకువచ్చామని రాజన్న సిరిసిల్ల సూపరింటెండింగ్ ఇంజనీర్ టీ వేణుమాధవ్ తెలిపారు. కొత్త రూ కనెక్షన్లు మరియు అదనపు లోడ్ కోసం సర్వీస్ లైన్ ఛార్జీలను సరళంగా, ఏకరీతిగా నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు. లోడ్ ఆధారంగా మాత్రమే ఛార్జీలు విధించడం జరుగుతుందని, క్షేత్ర స్థాయిలో స్థల పరిశీలన అవసరం లేకుండా త్వరితగతిన కొత్త సర్వీసులు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కొత్త విధానం ద్వారా వినియోగదారులు విద్యుత్ కనెక్షన్‌ను వేగంగా పొందగలరని, ముందుగా ఎంత ఛార్జీ చెల్లించాలో స్పష్టత ఉంటుందని చెప్పారు. అనవసర ఆలస్యం పూర్తిగా తగ్గుతుందని వివరించారు.

**కొత్త ఛార్జీల ముఖ్యాంశాలు**

20 కిలోవాట్ వరకు: డెవలప్‌మెంట్ ఛార్జీలు + సర్వీస్ లైన్ ఛార్జీలు వర్తించును .20 కిలోవాట్ పైగా: కేవలం సర్వీస్ లైన్ ఛార్జీలు మాత్రమే (డెవలప్‌మెంట్ ఛార్జీలు లేవు)

**కేటగిరీ వారీగా ఛార్జీలు**

గృహ వినియోగదారులు (రూ-×) 1 కిలోవాట్ వరకు: ₹500 15 కిలోవాట్: ₹500 + ప్రతి కిలోవాట్‌కు ₹600 520 కిలోవాట్: ₹2900 + ప్రతి కిలోవాట్‌కు ₹1500 20 కిలోవాట్ పైగా: ప్రతి కిలోవాట్‌కు ₹10,000 లికమర్షియల్ కేటగిరీ:- 1 కిలోవాట్ వరకు: ₹1000 15 కిలోవాట్: ₹1000 + ప్రతి కిలోవాట్‌కు ₹1200 520 కిలోవాట్: ₹5800 + ప్రతి కిలోవాట్‌కు ₹2000 20 కిలోవాట్ పైగా: ప్రతి కిలోవాట్‌కు ₹10,000 ఇండస్ట్రీలకు 20కిలోవాట్ల వరకు 4000 ప్రతి కిలోవాట్ 20 కిలోవాట్ పైగా: ప్రతి కిలోవాట్‌కు ₹10,000 ఇతర కేటగిరీలకు కూడా లోడ్ ఆధారంగా ఛార్జీల పెరుగుదల ఉంటుందని తెలిపారు. రైతులకు లాభం రైతులకు ఈ విధానం మరింత ప్రయోజనకరంగా ఉండి, 1 కిలోవాట్‌కు కేవలం ₹1000 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ( ఓఆర్సి వసూలు చెయ్యరు )

**ప్రత్యేక అంశాలు**

అపార్ట్‌మెంట్లు, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మల్టీ స్టోరీ భవనాలకు మొత్తం కాంట్రాక్ట్ లోడ్ ఆధారంగా ఛార్జీలు విధింపు ట్రాన్స్‌ఫార్మర్ ఖర్చు వినియోగదారుడిపై భారం ఉండదు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు బాధ్యత విద్యుత్ సంస్థదే ఎల్టి క్యాటగిరి లో క్యాటగిరి × నుండి ఎ×× వరకు మరియు క్యాటగిరి ×ఀ కి వర్తిస్తుందని , 1 కిలో మీటర్ లోపు ఉన్న ఎలెక్ట్రిఫీడ్ నెట్వర్క్ నుండి, కేవలం ఓవర్ హెడ్ హెడ్ లైన్లకు మాత్రమే వర్తించును . 1 కిలో మీటర్ కి మించిన లైన్ ఎక్స్ టెన్షన్ ,



క్యాటగిరి ఎ××× (తాత్కాలిక సరఫరా ) , లే అవుట్ ఎలెక్ట్రిఫికేషన్ , అండర్ గ్రౌండ్ కేబుల్స్ కు మినహాయించారు . ఈ కొత్త విధానం ద్వారా విద్యుత్ కనెక్షన్ పొందడం మరింత సులభం, వేగవంతం మరియు పారదర్శకంగా మారిందని, విని యోగదారుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్న ఈ నిర్ణయం రైతులకు పెద్ద ఎత్తున ఉప యోగ పడుతుందని ఎస్ఈ వివరించారు.

# నల్ల బ్యాడ్జిలు ధరించి ఉపాధ్యాయుల నిరసన

## - తాసిల్దార్ కు టీజీ జెఎసి వినతిపత్రం అందజేత

**నేషనలిస్ట్ వాయిస్ /చిన్నశంకరంపేట ఏప్రిల్ 17**



టిజిఈజేఏసి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కంపౌండ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాగణంల్లో ఓ పక్క విద్యార్థుల




బోధనకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉపాధ్యాయుల న్యాయ పరమైన డిమాండ్లను కోరుతూ, నల్ల బ్యాడ్జిలను ధరించి శాంతియుతంగా నిరసన చేశారు. ఈ మేరకు ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంతే కాకుండా పీఆర్సిలను, డిఎలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్ర కార్యదర్శి కర్రె పోచయ్య, శ్రీనివాస్ రెడ్డి, శివ ప్రసాద్, సత్యనారాయణ, రతన్ తోపాటు జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

# అలంగీర్ మస్జిద్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**సుల్తానాబాద్ ఏప్రిల్-17 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని వేసవి తీవ్రతను దృష్ట్యా ప్రజలకు చల్లటి తాగునీటి సౌకర్యం అలంగిర్ మస్జిద్ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఇట్టి చలివేంద్రాన్ని స్థానిక తహసీల్దార్ బషీరోద్దీన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ బషీరోద్దీన్ మాట్లాడుతూ చలివేంద్రం ద్వారా ప్రతిరోజూ పాదచారులు,ప్రయాణికులు, కార్మికులకు ఉచితంగా చల్లని తాగునీరు అందించడం,మండుతున్న ఎండలో ప్రజలకు ఇది ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు.అనంతరం అబ్దుల్ హకీం మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో సానుభూతి మానవతా భావాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ఆలంగిర్ మస్జిద్ ఆధ్వర్యంలో చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ అధ్యక్షులు, ఎ క్యూ నదీం, ఇమామ్, నాసర్ అలీ,మహఫుజ్, డాక్టర్ కలీం,రఫీఖ్ ,మసుద్,జావిద్,ఆసిఫ్ యువకులు, ఆలం మస్జిద్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..





# పోలీసులతో పాటు ప్రతి ఒక్కరికి సిపిఆర్ పై అవగాహన ఉండాలి

**ఐపీఎస్ అధికారి జోయల్ డేవిస్ శంషాబాద్ లో సిపిఆర్ అవగాహన సదస్సును ప్రారంభించిన జోయల్ డేవిస్ . డిసిపి రాజేష్**

**శంషాబాద్. ఏప్రిల్ 17. నేషనలిస్ట్ వాయిస్.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా "ఘాతీతీఅజవ &ఘాశ్రీఅజవ" కార్యక్రమాన్ని శుక్రవారం శంషాబాద్ బేగం ఇండియా గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి జనతా హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. హైదరాబాద్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జోయల్ డేవిస్. శంషాబాద్ డిసిపి రాజేష్ తో కలిసి ప్రారంభించారు. ప్రాణాపాయమైన గుండెపోటు వచ్చిన సమయంలో తొలి గంటలు అందించే అతి ముఖ్యమైన సిపిఆర్ పై అవగాహన కల్పించడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల ప్రాణాలు కాపాడడం కోసం సి పి ఆర్ విధానం ఎంతో తోడ్పడుతుందని అన్నారు. ప్రజలలో అవగాహన కల్పించడం కోసం మంచి కార్యక్రమాలను చేపడుతున్న జనతా హృదయాలయ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ హనుమంతరెడ్డిని వారు అభినందించారు. పెద్ద ఎత్తున వచ్చిన పోలీసు అధికారులకు కానిస్టేబుల్ అధికారులకు దీనిపై అవగాహన కల్పించడం ఎంతో సంతోషించేదగ్గ విషయమని తెలిపారు. ప్రతి పౌరుడికి సిపిఆర్ పై అవగాహన కలిగి ఉంటే తమ పరిసరాల్లో జరిగే హార్ట్ ఎటాక్ సంఘటనల్లో బాధితులకు ప్రాథమిక చికిత్స అందించేందుకు వీలుగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ లో క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, విద్యార్థులు సాధారణ ప్రజలకు కలిపి మొత్తం 200 మందికి గోల్డెన్ హౌర్ రెస్పాన్స్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ఎం. హనుమంత్ రెడ్డి స్టార్ హాస్పిటల్స్, హైదరాబాద్ బృందం శిక్షణ ఇచ్చి వివరించారు: సిపిర్ (కార్డిపుల్మనరీ రెసుసైటేషన్ ) యొక్క ప్రాముఖ్యత బేసిక్ లైఫ్ సపోర్ట్ ప్రాథమిక ఫస్ట్ ఎయిడ్. బాధితులను సురక్షితంగా నిర్వహించే విధానం ట్రామా కేర్‌లో గోల్డెన్ హౌర్ ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఏ సి పి శ్రీకాంత్ గౌడ్. శంషాబాద్ ట్రాఫిక్ ఎసిపి నాగభూషణం. ఆర్ జి ఐ ఏ పి ఎస్ ఇన్స్పెక్టర్ సంజీవులు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. ప్రమోద్ కుమార్ , ఆర్ జి ఐ ఏ. ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం అందించడానికి అవసరమైన ప్రాథమిక అవగాహన కల్పించారు.




# ప్రజాస్వామ్యబద్ధంగా నారీ శక్తి వందన్ చట్టం తేవాలి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్ 17**

యాదాద్రి భువనగిరి జిల్లా నిర్ణయాధికార సభలలో సమభాగస్వామ్యం కోసం మహిళలు ఎప్పటినుండో పోరాడుతున్నారని కానీ, పార్లమెంటు లో వివిధ పాలక వర్గ పార్టీలు అనేక సందర్భాలలో అడ్డుకుంటూ వస్తున్నాయని,పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును తొలిసారిగా ప్రవేశపెట్టినప్పటి నుండి గత 30 ఏళ్లుగా మహిళలు సుదీర్ఘమైన పోరాటం నిర్వహిస్తున్నారని ప్రగతిశీల మహిళా సంఘం(పీ ఓ డబ్ల్యూ) జాతీయ కన్వీనర్ జి. ఝాన్సీ,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆర్.సీత ఆరోపించారు.గురువారం ఆలేరులో పత్రికలకు ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఝాన్సీ,సీత మాట్లాడుతూ,మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం దేశ వ్యాప్తంగా నిరసనలు, పార్లమెంట్ ముందు ధర్నాల తో పాటుగా కోర్టుల ద్వారా కూడా ఇంతగా పోరాడిన మహిళా సంఘాలను,రాజకీయ పార్టీల్ని,పౌర సమూహాలను ఏమాత్రం సంప్రదించకుండానే ఆమోదించడం అనేది ప్రజాస్వామ్య విరుద్ధమైనదని విమర్శించారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం మరోసారి నిర్ణయాధికార సంస్థల్లో మహిళ రిజర్వేషన్ అంశాన్ని ముందుకు తెస్తూ ఎన్నికల్లో ప్రయోజనం పొందడం కోసం ప్రయత్నిస్తుందని,2025 సెప్టెంబర్ లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల ముందు మోడీ ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి పూర్తి వివరాలను వెల్లడించకుండానే నారీశక్తి వందన బిల్లుని ఆమోదించిందని,ఇప్పుడు మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లును తీసుకురావడానికి మరోసారి పార్లమెంటు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారని అన్నారు.ఈ కొత్త బిల్లు జనాభా లెక్కలు,డీలిమిటేషన్ కు సంబంధించిన పాత నిబంధనలో సవరణలను ప్రతిపాదిస్తుందని ప్రస్తుతం కొనసాగుతున్న ఎన్నికల మధ్యలో ఇంతటి ముఖ్యమైన బిల్లును తీసుకురావడం ద్వారా లబ్ధి పొందడానికి ప్రభుత్వం చూస్తుందని అన్నారు.ఎన్నికల మధ్య ప్రాముఖ్యత కలిగిన చట్టాన్ని పార్లమెంటు ప్రత్యేక సమావేశాలలో చర్చించడం ప్రజాస్వామ్య ప్రక్రియకు విరుద్ధమైనదని, మహిళా రిజర్వేషన్లు ఆలస్యం చేసి షరతులను విధిస్తూ మహిళా రాజకీయ ప్రాతినిధ్యాన్ని నీరుగార్చడాన్ని వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.రిజర్వేషన్ల బిల్లు అమలుకు ముందుగా సీట్లను పెంచడానికి పెట్టిన షరతులను అంగీకరించడం లేదని ఇప్పటికీ సీట్లను ఎలా విభజిస్తారు అనేదానికి స్పష్టత లేదని ఇలాంటి చర్య మహిళా ప్రాతినిధ్యాన్ని కల్పించడం అనేది కాకుండా అమలుకు వాయిదా వేసే ఎత్తుగడ మాత్రమేనని చెప్పారు.ఇది అధికార పార్టీ పితృస్వామ్య భావజాలానికి నిదర్శనమని,అలాగే మహిళా రిజర్వేషన్కు జనాభా లెక్కలతో ముడి పెట్టడం ద్వారా జాప్యానికి ఆస్కారం ఏర్పడుతుందని అన్నారు.పథకం ప్రకారం ఆలస్యం చేసే చర్యలను వ్యతిరేకిస్తున్నామని అందుకే 2023 బిల్లులోని జనాభా లెక్కలు,డీలిమిటేషన్ షరతులను తొలగించి గతంలో ఆమోదించిన మహిళ రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఓబీసీ మహిళా రిజర్వేషన్ అంశాన్ని పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని,మహిళా రిజర్వేషన్ జనాభా లెక్కల తోనూ,డీలిమిటేషన్ తోనూ ముడి పెట్టడం సరికాదని,మహిళ రిజర్వేషన్ అనేది ఒక ప్రత్యేక అంశంగా పరిగణిస్తూ ఇతర అంశాల నుండి వేరుగా చూడాలని



మహిళా సంఘాలతో, రాజకీయ పార్టీలతో,పౌర సమూహాలతో సంబంధిత వర్గాలన్నిటితో కూడా సరైన సంప్రదింపులు జరపాలని ప్రజాస్వామ్యబద్ధంగా చర్చ జరపకుండా తొందరపాటుతో ఎన్నికల్లో ప్రయోజనం పొందే ఉద్దేశంతో ఆమోదించే ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.మహిళా సాధికారతకు చిత్తశుద్ధితో పారదర్శక కార్యాచరణ చేపట్టాలని ఝాన్సీ,సీత డిమాండ్ చేశారు.పీ ఓ డబ్ల్యూ తో పాటు,ఇదే అభిప్రాయాన్ని ప్రగతిశీల మహిళా సంఘటన్(పీ ఎం ఎస్,డిల్లీ),ఇ-స్త్రీ జాగృతి మంచ్(ఐ జె ఎం) లు వ్యక్తం చేస్తున్నాయని పేర్కొన్నారు.

# నేరస్తుల కంటే ముందే పోలీసులు సాంకేతికతను అందిపుచ్చుకోవాలి: రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి

**కరీంనగర్‌లో రోడ్డు భద్రత వారోత్సవాలు మరియు పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం.**

**కరీంనగర్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న డీజీపీ.**

**సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని పిలుపు.**

**ప్రతిభ కనబరిచిన అధికారులకు నగదు రివార్డుల ప్రధానం.**

**కరీంనగర్, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 17**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ పోలీసు శాఖ నిర్వహిస్తున్న "అరైవ్ - అలైవ్" (ఘాతీతీఅజవ - ఘాశ్రీఅజవ) రోడ్డు భద్రత వారోత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర డీజీపీ శ్రీ శివధర్ రెడ్డి శుక్రవారం కరీంనగర్ విచ్చేశారు. రోడ్డు భద్రత అవగాహన సదస్సు అనంతరం, కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన పోలీసు అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు.

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ కరీంనగర్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గతంలో కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్‌హెచ్‌ఓగా పనిచేసిన రోజులను ఆయన నెమరువేసుకున్నారు.

**సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అప్రమత్తత:**

మారుతున్న కాలానికి అనుగుణంగా నేరాల సరళి మారుతోందని, ప్రస్తుతం దేశవ్యాప్తంగా సైబర్ క్రైమ్ మరియు మాదక ద్రవ్యాల దుర్వినియోగం పెను సవాలుగా మారాయని డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 'మెటా ఫండ్', 'క్రిప్టో కరెన్సీ' వంటి నేరాలు ఇక్కడి నుండే జరిగాయని గుర్తు చేస్తూ, ఇలాంటి ఎమర్జింగ్ క్రైమ్స్‌ను ఎదుర్కోవడానికి పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. సాంకేతికతలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పోలీసులు తమ నైపుణ్యాలను (ఘాఎఅశ్రీశ్రీం) నిరంతరం అభివృద్ధి చేసుకోవాలని ఆయన సూచించారు.

**పీపీటీ ద్వారా నేరాల సమీక్ష:**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా






జిల్లాలోని శాంతి భద్రతల పరిస్థితిని, నేరాల తీరుతెన్నులను డీజీపీకి వివరించారు. కమిషనరేట్ పరిధిలో తీసుకుంటున్న భద్రతా చర్యలను డీజీపీ అభినందించారు. కమిషనరేట్ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పలు కేసులలో అత్యంత ప్రతిభ కనబరిచి, నిందితులను గుర్తించి వారికి శిక్షలు పడేలా చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని డీజీపీ ప్రత్యేకంగా అభినందించారు. వారికి నగదు రివార్డులను అందజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, ఏసీపీలు, సీఐలు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పూసాల పదమూడవ వార్డులో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**సుల్తానాబాద్ ఏప్రిల్-17 నేషనలిస్ట్ వాయిస్**


సుల్తానాబాద్ మున్సిపల్ పరిధి పూసాల లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తొంభై తొమ్మిది రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమం పదమూడవ వార్డు కౌన్సిలర్ సిద్ధ తిరుపతి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత పాల్గొని,పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలని తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత కౌన్సిలర్ లు ఈర్ల స్వరూప శేఖర్, గాజుల రాజమల్లయ్య కందునూరి సమత కుమార్, గరిగే శోభారాణి శ్రీనివాస్, చింతల రాజు, తొర్రి కొండ ప్రభాకర్, కల్వల శంకరమ్మ ఓదెలు, అమిరి శెట్టి శ్రావణి రాకేష్, సిద్ధ తిరుపతి, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, గాదాసు మంజుల రవీందర్, కాంగ్రెస్ నాయకులు వేగోళం కరుణాకర్, చీకట్ల రాజయ్య, చొప్పరి వెంకటేష్, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు..




# జంగిల్ కటింగ్ చేపట్టిన సర్పంచ్ రహదారి భద్రతకు చర్యలు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్ ఏప్రిల్ 17**

గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తున్న సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ పంచాయతీ పరిధిలో జంగిల్ కటింగ్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. పెద్దమ్మ తల్లి గుడి నుంచి ఆంజనేయస్వామి దేవాలయం వరకు ఉన్న రహదారి ఇరువైపులా పెరిగిపోయిన ముళ్లపొదలను పూర్తిగా తొలగించే పనులు చేపట్టారు. ఈ మార్గం రోజువారీగా గ్రామ ప్రజలు, విద్యార్థులు, వాహనదారులు ఎక్కువగా ఉపయోగించే ప్రధాన రహదారిగా ఉండటంతో, ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలు ప్రయాణానికి ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాలకు అవకాశం ఉండటంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను గుర్తించిన సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ వెంటనే స్పందించి, పంచాయతీ సిబ్బందితో కలిసి జంగిల్ కటింగ్ పనులను వేగంగా పూర్తి చేయించారు. రహదారి ఇరువైపులా ఉన్న ముళ్లపొదలను తొలగించడం ద్వారా మార్గం విశాలంగా మారి, ప్రయాణం సులభతరం అయింది.ఈ చర్యతో రహదారి భద్రత మెరుగుపడటంతో పాటు గ్రామ ప్రజల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులకు ఈ మార్పు ఎంతో ఉపశమనంగా మారింది.గ్రామ అభివృద్ధి, ప్రజల భద్రత కోసం తీసుకుంటున్న ఈ చర్యలు సర్పంచ్ నాయకత్వానికి నిదర్శనమని గ్రామస్థులు అభినందిస్తున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



# శంకరపట్నంలో రెవెన్యూ ఉద్యోగుల నిరసన

**శంకరపట్నం, ఏప్రిల్ 17 ( నేషనలిస్ట్ వాయిస్ ) :**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలో తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఆదేశాల మేరకు శంకరపట్నం మండలంలో రెవెన్యూ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారానికి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిర్వహించిన ఈ నిరసనలో ఉద్యోగులు తమ డిమాండ్లను వ్యక్తం చేశారు. అనంతరం గౌరవ తహసీల్దార్‌కు సమస్యలతో కూడిన మెమోరాండాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఖాదర్, సీనియర్ అసిస్టెంట్ రజిని, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు రాములు, ప్రత్యూష పాల్గొన్నారు.అలాగే శంకరపట్నం గ్రామ పాలన అధికారుల సంఘం అధ్యక్షుడు మహమ్మద్ జాఫర్, ఉపాధ్యక్షుడు నరేష్, ప్రధాన కార్యదర్శి టి. రామారావుతో పాటు ఇతర సభ్యులు కూడా ఈ నిరసనలో పాల్గొని ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మద్దతు తెలిపారు.




# హెచ్.సి.యు కార్మికుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలి

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన హెచ్.సి.యు కాంట్రాక్టు ఉద్యోగులు

**శేరిలింగంపల్లి ఏప్రిల్ 17 నేషనలిస్ట్ వాయిస్...**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యజమాన్యం కాంట్రాక్టు ఉద్యోగులపై చూపుతున్న విధానం కరెక్ట్ కాదని బిఎంఎస్ యుఓహెచ్ శుక్రవారం నల్ల బ్యాడ్జీలు పెట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాల్సిందిగా కోరుతూ నుండి బ్లాక్ బాడ్జెస్ తో తమ నిరసన తెలిపామని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ యజమాన్యం వేధింపులకు నిరసనగా ఈ నిరసన కార్యక్రమం ఉంటుందని వెల్లడించారు. మా డిమాండ్లు పరిష్కరించని ఎడల భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని, యూనివర్సిటీ యజమాన్యం ఇప్పటికైనా తమ మొండి వైఖరిని వదిలిపెట్టి మా డిమాండ్లను పరిష్కరించాలని సవినాయంగా కోరుతున్నారు . ప్రధాన డిమాండ్లు. 1. రెగ్యులరైజేషన్ చేయాలి. 2.సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. 3. బకాయి పడ్డ బోనస్ అంతా కూడా వెంటనే చెల్లించాలి. 4. యూనివర్సిటీలో కాంట్రాక్ట్ దళారీ వ్యవస్థ రద్దు చేయాలి. 5. అందరికీ ఒకే రకమైన అటెండెన్స్ విధానాన్ని పెట్టాలి. 6.గ్రూప్ ఇన్సూరెన్స్ పాలసీ అవుట్సోర్సింగ్ కార్మికులకు అమలు చేయాలి. 7. గ్రాట్యూటీ నీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబిఎంఎస్ యుఓహెచ్ యూనియన్ నాయకులు, ప్రెసిడెంట్ కెవి.రాధా కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ జే జితేందర్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి.శ్రీను, సెక్రెటరీ ఎల్ సుష్మా , ఆర్గనైజేషన్ సెక్రెటరీస్ ఎస్ జగన్నాథ రావు, ఏ.ప్రశాంత్, బి శేఖర్ , ఫైనాన్స్ సెక్రెటరీ ఎం చంద్రశేఖర్ చారీ, ఆఫీస్ సెక్రెటరీ జి ప్రవీణ్ ,కమిటీ సభ్యులు,బి. గణేష్ ,బి. రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఊషన్నపల్లి పాఠశాలకు జిల్లా ఛాంపియన్ అవార్డు

## పిల్లల విద్యా ప్రమాణాల పెంపుతో వరుసగా రెండోసారి ఘనత

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 17 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

కాల్వా శ్రీరాంపూర్ మండలంలోని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు జిల్లాస్థాయి ఛాంపియన్ స్కూల్ అవార్డు లభించింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్‌లో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అవార్డు స్వీకరించారు. పిల్లల విద్యా ప్రమాణాల పెంపులో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపిక కాగా, ఇదే పాఠశాలకు వరుసగా రెండోసారి ఈ గౌరవం దక్కడం విశేషం. గత 2024-25 విద్యా సంవత్సరంలో ఒకసారి, ప్రస్తుత 2025-26లో మరోసారి అవార్డు సాధించింది.ఈ సందర్భంగా శ్రీరాంపూర్ తహసిల్దార్ రాముడు, ఎంపీడీవో రామ్మోహన్, ఎంఈఓ మహేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేష్, గ్రామ సర్పంచ్ రేకుల జ్యోతిరఘు, ఉప సర్పంచ్ మేడి అశోక్, వార్డు సభ్యులు ఆవుల సునీత, ముష్కే కుమారస్వామి, కూసలత, ముసుకు అంజయ్య, చంచల వనిత, ముస్కె స్రవంతి, చైర్‌పర్సన్ పెండ్లి స్వరూప తదితరులు పాఠశాల సిబ్బందిని అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య నేతృత్వంలో ఉపాధ్యాయ బృందం పిల్లలలోని ప్రతిభను వెలికితీసి, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో కృషి చేస్తున్నారు. పాఠశాల సమయం అనంతరం అదనపు తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల ప్రతిభను మెరుగుపరుస్తున్నారు. క్రమశిక్షణ, సత్ప్రవర్తన, విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నారు. అవార్డు అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈర్ల సమ్మయ్య తెలిపారు.




# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం

## రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్

ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరిసిల్లలో

అరైవ్.. అలైవ్ కార్యక్రమం

హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే

డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్స పై శిక్షణ, అవగాహన





**నేషనలిస్ట్ వాయిస్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17**

వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ పేర్కొన్నారు. ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 13వ తేదీ నుంచి 18వ తేదీ నుంచి వారోత్సవాల సందర్భంగా అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ హాల్ లో జిల్లాలోని ఆర్టీసీ, విద్యాసంస్థలు, ఆటో, మున్సిపల్, ఇతర వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం, సీపీఆర్ ప్రథమ చికిత్సపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్యఅతిథిగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్,ఎస్పీ మహేష్ బి గితే హాజరయ్యారు. ఈసందర్భంగా రాష్ట్ర రైల్వే, రోడ్డు భద్రత ఐజీపీ రమేష్ నాయుడు ఐపీఎస్ మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ముందుగా స్పందించి ప్రాణాలు కాపాడేది వాహనాల డ్రైవర్లేనని తెలిపారు. ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనల మేరకు మాత్రమే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. పాఠశాలకు వెళ్లే విద్యార్థుల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,అలాగే విద్యార్థుల రవాణాలో డ్రైవర్లు బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు. 'రహావీర్' పథకం కింద ప్రమాదం జరిగిన గంటలోపు బాధితులను సమీప ప్రధాన రహదారుల వెండి ఉన్న ఆసుపత్రులకు తరలిస్తే, వారికి వారం రోజులపాటు ఉచిత చికిత్స అందిస్తూ.. రూ.1,50,000 వరకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని వివరించారు.ప్రమాద సమయంలో భయపడకుండా బాధితులను ఆసుపత్రికి చేర్చిన వారికి 'రహావీర్' పథకం కింద రూ.25,000 ప్రోత్సాహకం ఇస్తామని తెలిపారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపవద్దని, ప్రతి డ్రైవర్ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. తెలంగాణలో రోజుకు సుమారు 70 రోడ్డు ప్రమాదాలు నమోదవుతున్నాయని అందులో 20 వరకు మరణాలు జరుగుతున్నాయని వెల్లడించారు.ఓవర్ స్పీడ్, తప్పుగా ఓవర్ టేకింగ్ చేయడం వంటి కారణాల వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వాహనాలు 80 కిమీ వేగ పరిమితి లోపలే నడపాలని, ముఖ్యంగా ప్రధాన రహదారులపై ఉన్న స్పీడ్ సైన్ బోర్డులను పాటించాలని సూచించారు. సీట్ బెల్ట్ ధరించకపోవడం, హెల్మెట్ పెట్టుకోకపోవడం వలన ప్రమాదాల తీవ్రత పెరుగుతోందని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు. దేశంలో గత ఏడాది 4,70,000 ప్రమాదాలు జరిగాయని,దానిలో 1,70,000 మంది ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. యుద్ధాలు, వ్యాధుల ఇతర కారణాలతో ఎక్కువ మరణాలు జరగడం లేదని, రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని పేర్కొన్నారు. తమ కుటుంబ, పిల్లల బాధ్యతను గుర్తు పెట్టుకొని జాగ్రతగా వెళ్లాలని పేర్కొన్నారు. ప్రతి నెలా రోడ్డు సేఫ్టీ కమిటి మీటింగ్ ఆర్అండ్ బీ,పీఆర్,పోలీస్,రవాణా శాఖా,ఆర్టీసీ అధికారులతో సమావేశం పెడుతున్నామని,బ్లాక్ స్పాట్స్ గుర్తింపు, నివారణ చర్యలు,సైన్ బోర్డ్స్ ఏర్పాటు తదితర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు పూర్తిగా తగ్గించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. స్కూల్ ఆటోలు, బస్సులలో పరిమితికి మించి విద్యార్థులను తరలించవద్దని స్పష్టం చేశారు. డ్రైవర్లకు కంటి పరీక్షలతో ఎంతో మేలని, వైద్యుల సూచన మేరకు కంటి అద్దాలు వాడాలని సూచించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ...ఎక్కువ ప్రమాదాలు డ్రంక్ అండ్ డ్రైవ్ తోనే అవుతున్నాయని తెలిపారు. జనవరి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అలాగే జిల్లాలో రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. జిల్లాలో రోడ్ సేఫ్టీ కమిటి ఆధ్వర్యంలో జిల్లాలో 08 బ్లాక్ స్పాట్స్ గుర్తించడం జరిగింది. కొదురుపాక బ్రిడ్జ్ చౌరస్తా, నందికమాన్ చౌరస్తా, వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ చౌరస్తా,సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తా, పెద్దూర్,ఎల్లారెడ్డిపేట హెచ్‌పి పెట్రోల్ బాంక్ వద్ద, తంగళ్ళపల్లి పద్మనగర్,, సారంపల్లి లుగా గుర్తించడం జరిగిందని ఆయా ప్రాంతాల్లో జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగిందని వాహనాదాహరులు జాగ్రత్తగా వెళ్లాలన్నారు. జిల్లాలో వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు ఇతర కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు.మద్యం తాగి వాహనాలు నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, సైకిల్ నడిపే పిల్లలు దానికి వాడే హెల్మెట్ వినియోగించాలని తెలిపారు. మైనర్లు వాహనాలు నడపవద్దని ఒకవేళ నడిపి పట్టుబడితే వారి తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. త్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవ్ చేయవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని, మేజర్లకే జాగ్రత్తలు చెపుతూ వాహనాలు ఇవ్వాలని స్పష్టం చేశారు.అనంతరం వాహనాల డ్రైవర్లతో కలసి రహదారి భద్రత పై ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, జిల్లా వైద్యాధికారి రజిత, తహసీల్దార్ మహేష్ కుమార్, సీ.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్, వీరప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్,మధుకర్,ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి, సురేష్,ఎస్.ఐ లు, పోలీస్, రవాణా శాఖ అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి విద్యార్థిని కె. అపూర్వకు ఘన సన్మానం.!!

## బి శ్రీకాంత్ ఎన్ ఎస్ యు ఐజిల్లా నాయకులు

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

వనపర్తి: ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వనపర్తి పట్టణానికి చెందిన జాగృతి కళాశాల విద్యార్థిని కె. అపూర్వను ఎన్ ఎస్ యుఐ యుఐ నాయకులు బి. శ్రీకాంత్ ఘనంగా సన్మానించారు.ఇంటర్మీడియట్ ఎం.పి.సి విభాగంలో అపూర్వ 992 మార్కులు సాధించి పట్టణానికే గర్వకారణంగా నిలిచారు. ఈ విషయం తెలుసుకున్న లి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లి ఆదేశాల మేరకు ఎన్ ఎస్ యు ఐ నాయకులు బి. శ్రీకాంత్ అపూర్వ స్వగృహానికి వెళ్లి ఆమెను కలిసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని కుటుంబ సభ్యులు మరియు కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ నాయకులు అనిల్ ,శివ ,పవన్ పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదు

## సీఐ రాం నర్సింహారెడ్డి

వెల్గటూర్ పోలీస్ స్టేషన్ పరిధి లోని రాజారాం పల్లి చౌరస్తా లో ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్థానిక వెల్గటూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఉదయకుమార్ మరియు సిబ్బందితో కలసి వాహన తనిఖీ నిర్వహించారు. వాహన తనిఖీలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, త్రాగి నడిపితే జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.వాహన దారులు విధిగా సరైన పత్రాలు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, మైనర్లు వాహనాలు నడిపితే తల్లి దండ్రుల మీద కేసులు నమోదు చేయబడుతాయని వాహన దారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేష్,కుమార్, రత్న సాగర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**కృష్ణ ప్రజా న్యూస్**

మండల పరిధిలోని హిందూపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల అధికారులు, నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎవరు దళారులను నమ్మి మోస పోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్,ఆర్ఐ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ మదన్మోహన్ రెడ్డి ,ఏపీఎం బస్వరాజు, గ్రామ సర్పంచ్ అశ్విని మహేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజప్ప గౌడ , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , ఉప సర్పంచ్ వాకిటి బాబు, హిందూపురావ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు షేకప్ప గౌడ , కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్ , వేంకటేష్ ,సుదర్శన్ , జీపీఓ , మహిళా సమాఖ్య సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# గార్లలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నిరసన

**గార్ల ఏప్రిల్ 17(నేషనలిస్ట్ వాయిస్)**

టి జి ఈ జాక్ పిలుపుమేరకు.. విశ్రాంత, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం గార్ల మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన నిర్వహించి, పి ఆర్ సి ని కమిటీ నుంచి తెప్పించుకొని 51 శాతం ఫిట్ మెంట్ తో వెంటనే అమలు చేయాలని, జాక్ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని గార్ల తాసిల్దార్ శారదకు అందజేశారు. అనంతరం గార్ల, బయ్యారం విశ్రాంత సంఘం ఉద్యోగుల అధ్యక్షులు గుడి రాంప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ వెంటనే అమలు చేయాలని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిపిఎస్) నురద్దుచేసి ఓ పి ఎస్ పాత పెన్షన్స్ స్కీమును ను అమలు చేయాలని అన్నారు , ఉద్యోగుల ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ను వెంటనే అమలు చేయాలని, విశ్రాంతి ఉద్యోగులకు రావలసిన బకాయిలను ఏక మొత్తంలో చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో మాలోత్ శివ ఉద్యోగ సంఘాల నాయకులు జి బాలాజీ నాయక్ పి యాదగిరి నాయక్, సిహెచ్ రమేష్ సురేందర్ రెడ్డి, మాచర్ల సుందర్ కుమార్ షరీఫ్, బి వీరు నాయక్, శివాజీ నాయక్, జబ్బా వీరస్వామి, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# హుజురాబాద్‌ను చెత్త కుప్పగా మార్చే కుట్రను అడ్డుకుంటాం: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

### ప్రజల కోసం జైలుకు వెళ్లడానికైనా సిద్ధం.. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడను

### డంపింగ్ యార్డ్ రద్దు కోరుతూ ఈ నెల 22న భారీ పాదయాత్ర

**హుజురాబాద్/హైదరాబాద్, ఏప్రిల్ 17**

హుజురాబాద్ నియోజకవర్గంలో నాలుగు జిల్లాల చెత్తను తరలించి వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ (డంపింగ్ యార్డ్) నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్ట్ వల్ల హుజురాబాద్ ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**బెదిరింపులకు భయపడను:**

ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ విషయంలో తాను రాజీ పడకపోవడంతో సీబీసీఐడీ కేసులు పెట్టి జైలుకు పంపిస్తామంటూ బెదిరింపులు వస్తున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆరోగ్యం, హక్కుల కోసం పోరాడుతున్న తనను అక్రమ కేసులతో భయపెట్టాలని చూస్తే అది సాధ్యం కాదని, తన ప్రాణం పోయే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం వల్ల గాలి, నీరు, భూమి కలుషితమై ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**ప్రజాప్రతినిధుల మౌనంపై విమర్శలు**

హుజురాబాద్ ప్రజల జీవితాలకు ముప్పుగా మారిన ఈ అంశంపై కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, సుదీర్ఘ కాలం ఇక్కడ ప్రాతినిధ్యం వహించిన ఈటల రాజేందర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కీలక సమయంలో మౌనంగా ఉండటం అంటే ప్రజలపై వారికి నకిలీ ప్రేమ ఉందని అర్థమవుతోందని విమర్శించారు. ఇప్పటికైనా వారు తమ రాజకీయ నాటకాలు పక్కన పెట్టి ప్రజల పక్షాన ఉద్యమంలోకి రావాలని పిలుపునిచ్చారు.

**పాదయాత్రతో ఉధృతం కానున్న ఉద్యమం:**

డంపింగ్ యార్డ్ రద్దు చేయడమే లక్ష్యంగా ఈ నెల 22వ తేదీన భారీ పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. లక్షల మందితో బహిరంగ సభ నిర్వహించి





ప్రభుత్వం మెడలు వంచి ప్రాజెక్ట్‌ను రద్దు చేయిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా హుజురాబాద్ ప్రజలందరూ ఒకే తాటిపైకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ ప్రెస్ మీట్‌లో మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, గందె శ్రీనివాస్, కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిల్ రమేష్, తక్కళ్లపల్లి సత్యనారాయణరావు, తిరుపతి రావు, చుక్కా రంజిత్, మాజీ ఎంపీపీ సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ రవీందర్ రావు, బచ్చు శివశంకర్, పోడేటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని తహశీల్దార్ కు వినతి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 17.**

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ పిలుపుమేరకు శుక్రవారం పిఆర్ పియు టిఎస్ బయ్యారం మండల శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి మండల తహశీల్దార్ నాగరాజు కీ వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పిఆర్ టియు టిఎస్ బయ్యారం మండల అధ్యక్షులు మోహన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలని,పిఆర్సి తక్షణమే అమలు చేయాలని,పెండింగ్ డిఏలను మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నీలం శ్రీనివాస్,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు గాయత్రి, జిల్లా కార్యదర్శి సుధాకర్,మండల కార్యదర్శి సునీత,పల్లవి,రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగ,ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని తహసీల్దార్ కు వినతి

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 17.**

తెలంగాణ ఉద్యోగ గెజిటెడ్ అధికారులు,ఉపాధ్యాయ,పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలపై బయ్యారం తాహాశీల్దార్ నాగరాజు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు నాయకులు మాట్లాడుతూ పెన్షనర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని,పిఆర్సి నివేదికను తెప్పించుకొని వెంటనే అమలు చేయాలన్నారు.గత కొన్ని రోజులుగా పెండింగ్ లో ఉన్న డిఏ లను మంజురి చెయ్యాలని,ఉద్యోగులు,పెన్షనర్ల బకాయిలన్నీ ఏక మొత్తంలో చెల్లించాలని,ఉద్యోగుల,పెన్షనర్లకు హెల్త్ కార్డులను జారీ చేయాలని, రాష్ట్రంలో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ మండల అధ్యక్షులు జి.బాలు నాయక్,టీఎస్ సిపిఎస్ఈయు బయ్యారం మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు భానోత్ రవీందర్ నాయక్,దస్తగిరి,టీపీటీఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కిషన్,భవుసింగ్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు అజ్మీరా రూప్లా నాయక్,భద్రు నాయక్,తెలంగాణ పెన్షనర్స్ సంఘ రాష్ట్ర నాయకులు వై.హనుమంత్ ప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాస రావు,సునీల్, తావు, ప్రవీణ్,కొలిపాక శ్రీనివాస్,హత్తి రామ్,మండల రెవెన్యూ ఉద్యోగులు పంచాయతీ,జిపిఓ లు, ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాద సమయంలో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతపై అవగాహన - ఎస్ఐ చంద్రకుమార్

**సుల్తానాబాద్ ఏప్రిల్-17 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ లో భాగంగా రోడ్ సేఫ్టీ పై ఆటో డ్రైవర్లకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఎస్సై చంద్రకుమార్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం. జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ, గోల్డెన్ అవర్ ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రమాదం జరిగిన మొదటి గంటలో క్షతగాత్రులకు చికిత్స అందించినట్లయితే ప్రాణాలు కాపాడే అవకాశం ఉంటుంది కనుక ప్రమాద సమయంలో బాధితులకు సహాయం చేయాలని కోరారు. అదేవిధంగా రహవీర్ స్కీం గురించి వివరించడం జరిగింది. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కరుణాకర్, కానిస్టేబుళ్లు రాకేష్, హరీష్, సంపత్ లు పాల్గొన్నారు..




# ఆలయ ఉత్సవాలకు రండి మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు

**వెల్గటూర్ ఏప్రిల్17 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండలం కోటిలింగాల ఆలయంలో నిర్వహించే వేడుకలకు హాజరు కావాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ఆలయాల ధర్మకర్తల మండలి తరపున శుక్రవారం ధర్మపురి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికలను అందజేశారు.వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలో ని శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మరియు కళ్యాణోత్సవ ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి కి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే వేడుకలకు హాజరుకావాలని మంత్రి ని ఆహ్వానించము. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శైలేందర్ రెడ్డి,ఈఓ కాంత రెడ్డి, ఆలయ చైర్మన్ పుదారి రమేష్, కమిటీ సభ్యులు రాపాక రాయకోటీ, గుమ్మల వెంకటేష్,బుద్దే రవి, ఆలయ పూజారి సంజీవ్ శర్మ, యాదవ సంఘం యూత్ మండల అధ్యక్షులు రాపాక మహేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నేతకానీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

### - సాయిని ప్రసాద్ నేతలి (SCT చైర్మన్, రాష్ట్ర అధ్యక్షులు నేతకని విద్యార్థి సంఘం - TNMVS OUJAC)

**జన్నారం 17 ఏప్రిల్ (నేషనలిస్ట్ వాయిస్ )**

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కులాల వారిగా జనగణన చేసి విడుదల చేసిన జనాభా లెక్కలలో ఉత్తర తెలంగాణ ప్రాంతంలో ఎస్సీ కులాలలో అత్యధిక జనాభాను కలిగి ఉన్న నేతకాని సమాజాన్ని విస్మరించి జనాభా లెక్కలలో మా నేతకాని సమాజాన్ని కనీస గుర్తింపును కూడా కల్పించకుండా విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలను తీవ్రంగా ఖండిస్తున్నా మనీ సాయిని ప్రసాద్ నేత (ఎస్సిటీ చైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు నేతకాని విద్యార్థి సంఘం టిఎన్ఎమ్ వి ఎస్ ఓయూ జేఏసీ ) అన్నారు. శుక్రవారం జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఇది కేవలం రాష్ట్ర ప్రభుత్వం నేతకానిలను అణిచివేసే కుట్ర లో భాగమేనని తెలిసిపోయిందని, మమ్ములను విస్మరించిన ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో బొందపెట్టి చూపిస్తామని హెచ్చరించారు.సోదర కులాలకు తొత్తులుగా మారిన ప్రభుత్వం తమా నేతకాని సమాజాన్ని విస్మరించడం సూచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 12 లక్షల జనాభా కలిగి ఉన్నటువంటి నేతకాని సమాజం రాష్ట్రవ్యాప్తంగా 40 నియోజకవర్గాలలో ప్రభావిత సమాజంగా ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా సన్నద్ధం అవుదామని నేతకాని సమాజానికి పిలుపునిచ్చారు.సమాజమంతా ఏకతాటి మీదికి వచ్చి ఉద్యమంలో భాగస్వాములు కావాలని యావత్ నేతకాని సమాజానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నేతకాని కుల సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోర్లకుంట ప్రభుదాస్, నేతకాని కుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాడిగంగాధర్ మండల అధ్యక్షులు రత్నం లక్ష్మణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జాడి వెంకట్ నేతకాని విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి అల్లూరి వినోద్, పట్టణ కమిటీ అధ్యక్షులు దుర్గం వసంత్, నందనకారి మహేష్, దుర్గం లక్ష్మీరాజం, తదితరులు పాల్గొన్నారు.





# రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలంటే బ్యాంక్ గ్యారంటీ తో పాటు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందే!!

### బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్ చేయని రైస్ మిల్లుకు ధాన్యం కేటాయించే ప్రసక్తే లేదు!!

### కేటాయించిన మిల్లులోనే ధాన్యం దించుకోవాలి వేరే చోట దించితే చర్యలు ఉంటాయి!! - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలంటే 10 శాతం బ్యాంకు గ్యారంటీ తో పాటు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మిల్లర్లకు సూచించారు. శుక్రవారం సాయంత్రం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయల వరి ధాన్యం మిల్లులకు అడ్వాన్సుగా ఇస్తుందని అలాంటప్పుడు మిల్లర్లు కేటాయించే ధాన్యంలో 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని అదే విధంగా అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. బ్యాంకు గ్యారంటీ ఇవ్వని మిల్లులకు ధాన్యం కేటాయించబడదని స్పష్టం చేశారు. రబీ సీజన్ లో ఇప్పటికే వరి కోతలు ప్రారంభమయ్యాయని, త్వరలో కొనుగోలు ప్రారంభించి బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిన మిల్లులకు ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలియజేశారు. ఇప్పటి వరకు కొంత వరకు బ్యాంకు గ్యారంటీ ఇచ్చారని అయితే ఇచ్చిన గ్యారంటికి తగ్గ వడ్లు మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు. గతంలో డిఫాల్ట్ అయిన మిల్లులు త్వరగా క్లియర్ చేసుకొని ధాన్యం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం మరికొంత గడువు ఇచ్చిందని, గత సీజన్ కు సంబంధించి పెండింగ్ బియ్యం త్వరగా ఎఫ్.సి.ఐ కి అప్పగించాలని తెలియజేశారు. ఇప్పటి వరకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వని రైస్ మిల్లులు త్వరగా బ్యాంకు గ్యారెంటీ, అగ్రిమెంట్ ఇచ్చి వడ్లు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ టి. వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై ఆంజనేయులు, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మిల్లర్లు పాల్గొన్నారు.



# ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

### 20 లోపు సప్లమెంటరీ పరీక్ష ఫీజు చెల్లించాలి

### డీఐఈఓ డాక్టర్ శ్రీధర్ సుమన్

**వరంగల్/నెక్కొండ 17 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఫెయిలైన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లకు గూగుల్ మీట్ ద్వారా అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లి మెంటరీ పరీక్షలలో ప్రతి సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈనెల 20 వ తేదీ లోపు సప్లి మెంటరీ పరీక్ష ఫీజు చెల్లించడానికి ప్రిన్సిపాల్ లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీరోజు ఫెయిలైన విద్యార్థులు ఫీజులు చెల్లించేలా, వారు ఉత్తీర్ణులయ్యేలా ప్రత్యామ్నాయ తరగతులు నిర్వహించాలని సూచించారు. కళాశాలల వారీగా ఫలితాలను సమీక్షించారు. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచడానికి ప్రిన్సిపాల్ ఉపన్యాసకులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల తల్లి దండ్రులు సంబంధిత కళాశాలలో పరీక్ష ఫీజు చెల్లించేలా ప్రిన్సిపాల్, అధ్యాపకులు నిరంతరం ఫోన్ కాల్స్ ద్వారా సంప్రదించి సకాలంలో ఫీజుల్ చెల్లింపు పూర్తి చేయాలని ఆదేశించారు.



# అంబులెన్స్ లోనే సుఖ ప్రసవం

## - ప్రాణాలు కాపాడిన 108 సిబ్బంది

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్,ఏప్రిల్ 17.**

అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ సిబ్బంది సమయస్ఫూర్తితో వ్యవహరించి ఓ గర్భిణికి సుఖ ప్రసవం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. బయ్యారం మండలం నామాలపాడు లో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న ఒడిస్సా కు చెందిన కార్మికురాలు రశ్మిత (20) భర్త కుమార్ గురువారం అర్ధరాత్రి పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108 కు సమాచారం అందించారు.వెంటనే స్పందించిన అంబులెన్స్ సిబ్బంది గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా, మార్గమధ్యంలో నొప్పులు తీవ్రమయ్యాయి.పరిస్థితిని గమనించిన మెడికల్ టెక్నీషియన్ శ్రీను,పైలట్ ఉపేందర్ వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపి,అంబులెన్స్ లోనే డెలివరీ కిట్ సహాయంతో సుఖ ప్రసవం చేశారు.రశ్మిత పండంటి మగ శిశువుకు జన్మనిచ్చింది.ఎమర్జెన్సీ రెస్పాన్స్ కేర్ ఫిజిషియన్ డాక్టర్ కాసిరెడ్డి ఫోన్ ద్వారా అందించిన సూచనల మేరకు తల్లికి ఐవి ఫ్లూయిడ్ ఇచ్చి,శిశువుకు ఆక్సిజన్ అందిస్తూ సురక్షితంగా మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యులు తెలిపారు.సమయానికి స్పందించి ప్రాణాలు కాపాడిన ఈఎంటీ శ్రీను, పైలట్ ఉపేందర్ ను స్థానికులు, ఆసుపత్రి సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.



# విద్యార్థుల భవితవ్యానికి ఉపాధ్యాయులే పునాదులు

## - ఆర్థిక భద్రత నేర్పించడం అభినందనీయం

## వెల్గటూర్ మండల తహసిల్దార్ శేఖర్

**వెల్గటూర్ ఏప్రిల్17 (నేషనలిస్ట్ వాయిస్)**

జగిత్యాల జిల్లా వెల్గాటూర్ మండలంలోని పాషిగామా ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 28 మంది బాలికలకు ఉపాధ్యాయులు సంపత్ కుమార్ మరియు మహేష్ లు సొంతంగా 7500 విలువగల సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తీసి వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల తహసిల్దార్ శేఖర్ మాట్లాడుతూ పాశిగామా పాఠశాలలో ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమాల ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, ప్రాథమిక దశలో విద్యార్థులకు ఆర్థిక భద్రత కలిగించే విధంగా ఖాతాలను అందజేయడం చాలా గొప్ప విషయమని ఈ సందర్భంగా వారిని అభినందించారు.మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులలో భవిష్యత్తులో ఉన్నత చదువులకు ఉపయోగపడే విధంగా ఈ ఖాతాలు ఉపయోగపడతాయని తెలియజేస్తూ ఉపాధ్యాయులను విద్యార్థులను అభినందించారు.అనంతరం ప్రధానోపాధ్యాయులు సంపత్ మాట్లాడుతూ కుటుంబ ఆర్థిక వ్యవస్థలో మహిళలపై కీలక పాత్ర కావున సామాజిక బాధ్యతగా పాఠశాలలో చదివే విద్యార్థులకు సుకన్య ఖాతాలను అందజేయడం జరిగిందని భవిష్యత్తులో వాటిని ఉన్నత చదువులకు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.అనంతరం ఉపాధ్యాయులను సబ్ పోస్ట్ మాస్టర్, తపాలా సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శేఖర్, మండల విద్యాధికారి ప్రభాకర్ ,సర్పంచ్ కాంద్రపు శిరీష,ఉప సర్పంచ్ కొత్తూరు భూమయ్య ,పాఠశాల బృందం సంపత్ ,మహేష్ ,ప్రణీత,రజిత, ప్రవళిక, సబ్ పోస్ట్ మాస్టర్ కమలాకర్, మౌనిక,సుధాకర్ ,విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరైన సదుపాయాలు కల్పించాలి

## - బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్

**- వెల్గటూర్ ఏప్రిల్17 (నేషనలిస్ట్ వాయిస్)**



తెలంగాణ రాష్ట్రంలో వీస్తున్న వడగాలులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా వరి ధాన్యం సేకరణ ప్రక్రియలో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులకు గురికాకుండా తగిన సదుపాయాలు కల్పించాలని ఎండపల్లి మండల బిజెపి నాయకులు మామిడిపల్లి ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు నిలువ నీడ కల్పించేందుకు తాత్కాలిక షెడ్లు ఏర్పాట్లు చేయాలని, తగినంత టార్పాలిన్ కవర్లు,గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని, రైతులు హమాలీలు వడదెబ్బకు గురికాకుండా చల్లని తాగునీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎండల తీవ్రత వల్ల రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్య తూకం రోజు ఉదయం 11 లోపు తర్వాత సాయంత్రం 4 గంటల తర్వాత వేయించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ఎండ తాకిడికి రైతులు వేచి చూడకుండా కేంద్రాల నిర్వహకులు కొనుగోలు టోకెన్ విధానం పారదర్శకంగా నిర్వహించాలి. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో రైతులు వడదెబ్బకు గురైతే ప్రాథమిక చికిత్స అందించేందుకు వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.

# చైతన్య విద్యానికేతన్ హై స్కూల్ లో ఘనంగా గ్రీన్ స్కూల్ మిషన్

## ఔషధ మొక్కలు నాటడం ప్రారంభించిన శివరాత్రి నిఖిల్ తెలంగాణ నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్. ఆధ్వర్యంలో నిర్వహణ



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 17(నేషనలిస్ట్ వాయిస్ ) :**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సంసిద్ధులు కావాలని, పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలలో విరివిగా ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటి పర్యావరణం పరిరక్షణలో భాగస్వాములు కావాలని తెలంగాణ నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ డైరెక్టర్ శివరాత్రి నిఖిల్ పిలుపునిచ్చారు. శుక్రవారం తెలంగాణ నేచర్ వెల్ఫేర్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట మగ్దుంనగర్ లోని చైతన్య విద్యానికేతన్ హై స్కూల్ ఆవరణంలో ఘనంగా గ్రీన్ స్కూల్ మిషన్ లో భాగంగా వృక్షారోపణ(మొక్కలు నాటడం) పర్యావరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి, వేప, జామ, రోజా, మామిడి, మనీ ప్లాంట్ ఆక్సిజన్ ప్లాంట్లు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఔషధ మొక్కలు నాటడం ద్వారా స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యంగా ఉండవచ్చని, పచ్చని పాఠశాలల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జమ్మి రామ్ చౌధరి, వంగాల సతీష్, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి యాదగిరి, ఎన్ డబ్లుసి డైరెక్టర్లు శివరాత్రి నిఖిల్, విజయ్ కుమార్ రెడ్డి, కలింగి శివ, అజిత్ డాక్టర్ ఎవి శ్రీ లక్ష్మి పాల్గొని ఔషధ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం గ్రీన్ స్కూల్ మిషన్ ప్రారంభంగా, త్వరలోనే లక్షలాది విద్యాసంస్థలకు విస్తరించనుందని తెలంగాణ ఎన్ డబ్లుసి డైరెక్టర్ నిఖిల్ పేర్కొన్నారు.

# జనగామలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన ఇద్దరు అరెస్ట్

**జనగామ జిల్లా, ఏప్రిల్17(నేషనలిస్ట్ వాయిస్):**

జనగామ జిల్లా కేంద్రం పరిధిలో చైన్ స్నాచింగ్ లకు పాల్పడుతున్నఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసిన ఘటన జరిగింది. జనగామ పోలీస్ స్టేషన్ లో ఏసిపి పండరి చేతన్ నితిన్ తెలిపిని వివరాల ప్రకారం.. జనగామ రైల్వే స్టేషన్ లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా గతంలో గుండ్లగడ్డ ప్రాంతంలో చోరికి పాల్పడినట్లుగా అంగీకరించారు. నిందితుల నుండి సుమారుగా రూ.4.50లక్షల విలువ గల బంగారం స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. వేసవి సెలవుల సందర్భంగా ప్రజలు విలువైన వస్తువులు ఇంట్లో ఉంచరాదని ఎక్కువ రోజులు ప్రయాణం చేసే ముందు స్థానిక పోలీస్ స్టేషన్ కి సమాచారం ఇచ్చి వెళ్లాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# మహిళలకు 33% రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడంపై రేపు పెద్ద ఎత్తున విజయోత్సవ ర్యాలీ!!

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

మూడు దశాబ్దాలుగా మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్ కల్పించే బిల్లును ఆమోదించే విషయంలో కాంగ్రెస్ రాజకీయాలను ఎండగడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో నారీ శక్తివందన్ అధినియమ్ పేరుతో ఈనెల 16,17 మరియు 18 తేదీలలో ప్రత్యేక పార్లమెంటు సమావేశాలలో మహిళా రిజర్వేషన్ 33% బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ ఆధ్వర్యంలో నిన్న ఏప్రిల్ 16 న కళాశాల విద్యార్థినిలు మరియు మహిళల సంతకాల సేకరణ, వ్యాసరచన మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మాట్లాడుతూ మహిళా బిల్లు పార్లమెంటు ఉభయ సభలలో ఎలాంటి ఆటంకం లేకుండా ఆమోదం పొందాలని ఈ రోజు జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, ఏప్రిల్ 18 శనివారం రోజు విద్యార్థినులు మహిళలతో సంయుక్తంగా పెద్ద ఎత్తున 33%మహిళా రిజర్వేషన్ బిల్లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించడం మరియు చారిత్రాత్మక మహిళా బిల్లు ద్వారా 2029లో శాసనసభ మరియు పార్లమెంటులో 33%రిజర్వేషన్ ద్వారా చట్టసభలలో మహిళలకు అవకాశం కల్పిస్తూ మహిళా సాధికారతకు అంకురార్పణ వేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వారణాసి కల్పన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ బిజెపి జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ బిజెపి జిల్లా కార్యదర్శి సరోజ నారీ శక్తివందన్ అధినియమ్ జిల్లా కమిటీ సభ్యులు కవిత స్వాతి రెడ్డి కొమ్ము శ్రీనివాసులు నల్లవోతుల అరవింద్ మరియు మహిళా మోర్చా సభ్యురాలు అర్చన తదితరులు పాల్గొన్నారు





# వీఆర్ఏ వారసులకు న్యాయం జరిగేది ఎప్పుడు

**నెక్కొండ 17 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

గత ప్రభుత్వం వీఆర్ఏలకు 20,555 మందికి జీవో నెంబర్ 81 ను 24/07/2023 తేదీనాడు జీవోలో పొందు పరిచిన విధముగా వీఆర్ఏల కుటుంబాలకు అందరికీ వర్తించే విధముగా జీవోను ఇచ్చారు. మిగిలిన 3,797 వీఆర్ఏలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వీఆర్ఏల సంఘం జిల్లా అధ్యక్షులు దిండి మధు ఆధ్వర్యంలో శుక్రవారం వినతి పత్రమును తహసిల్దార్ రాజు కుమార్ కు అందించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవోను 61 సంవత్సరాల లోపు ఉన్న 16,758 వీఆర్ఏలకు వారి చదువుకున్న హోదా ప్రకారం గా వివిధ శాఖల్లో సర్దుబాటు చేశారు. కానీ మిగిలిన 3,797 వీఆర్ఏలను 61 సంవత్సరాల వయసు పైబడిన వారీగా గుర్తించి వారికి రిటైర్మెంట్ లేదు కాబట్టి వారి వారసులకు విద్యా అర్హత ప్రకారముగా ఉద్యోగాలు ఇవ్వాలి అని జీవోలో పొందుపరిచారు. కానీ అప్పటికే ప్రభుత్వం మారి ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ఎన్నోసార్లు రెవెన్యూ శాఖ మంత్రికి మరియు ముఖ్యమంత్రి దృష్టికి పలు వివిధ శాఖల మంత్రులకు ఎన్నో మార్లు జీవో 81 లో మిగిలిపోయిన 3,797 మంది వీఆర్ఏలు వారసులు మిగిలిపోయారు. దీని ప్రకారం డేటా కూడా సీసీఎల్ఏ లో ప్రభుత్వం వెరిఫికేషన్ చేసి సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 33 నెలలు కావస్తున్న కూడా న్యాయం జరగకపోవడంతో శాంతియుతంగా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ వ్యవస్థాపకులు లచ్చి రెడ్డి పిలుపు మేరకు శుక్రవారం తెలంగాణలో ఉన్న వివిధ శాఖల ఉద్యోగస్తుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని తెలంగాణలో ఉన్న ప్రతి తహసీల్దార్ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రమును తాసిల్దార్ రాజు కుమార్ కు అందించారు.



# ప్రధానమంత్రి సంసాద్ ఖేల్ మహోత్సవంలో వివిధ ఆటల్లో గెలుపొందిన క్రీడా కారులకు బహుమతుల ప్రధానోత్సవం

**కృష్ణ నేషనలిస్ట్ వాయిస్**

మండల కేంద్రం క్షిరలింగేశ్వరా స్వామి దేవాలయ ప్రాంగణంలో బీజేపీ క్రిష్ణ మాగనూర్ ఉమ్మడి మండల శాఖ ఆధ్వర్యంలో మూడు రోజులుగా కొనసాగుతున్న ప్రధాన మంత్రి సంసాద్ ఖేల్ అటల పోటీలకు గాను బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నర్సప్ప, జయానంద్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతీయులుగా క్రిష్ణ పోలీస్ స్టేషన్ ఎస్సై నవీద్, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరకుమార్ దీక్షిత్ పాల్గొన్నారు. 1.క్రికెట్ ఆటల్లో విన్నర్ గా, క్రిష్ణ రోహిత్ టీం విజయం సాధించగా, రన్నర్ గా నేరడిగం చంద్రశేఖర్ టీం వారు నిలిచారు. 2.ఖబడ్డీ లో విన్నర్ గా గుడెబల్లూరు ఎల్లప్ప టీం విజయం సాధించగా. రన్నర్ గా గుడెబల్లూరు జూనియర్ టీం గెలుపొందారు. 3.వాలీబాల్ రన్నర్ గా క్రిష్ణ గ్రామ నరేందర్ టీం విజయం సాధించగా, రన్నర్ గా ఖందొడ్డి అంజి టీం గెలుపొందారు. 4.ఖో ఖో బాలికలు విన్నర్ గా కున్సీ రన్నర్ గా ముడుమాల్ విజయం సాధించారు. 5.ఖో ఖో బాయ్స్ ముడుమాల్ సాయి ప్రసాద్. రన్నర్ గా ఖందొడ్డి అంజి గెలుపొందారు. వీరందరికి ట్రోఫీ లు శీల్డ్ ల తో పాటు ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐ నవీద్ గారు, బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరకుమార్ దీక్షితులు మండల స్థాయిలో గెలుపొందిన వారు నియోజకవర్గం స్థాయికి వెళ్లాలని అక్కడ విజయం సాధిస్తే ఉమ్మడి జిల్లా స్థాయికి వెళ్లి ఆడాల్సి ఉంటుందని ఉమ్మడి మండలయువతి,యువకులు ఈ విదంగా క్రీడల్లో రానించి మానసిక ఉల్లాసంతో పాటు, ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలని. మన మండల కీర్తిని చాటలని అన్నారు. కార్యక్రమం లో ఉమ్మడి మండల నాయకులు జి నారాయణ, నారాయణ బాట్, జెగ్గిలి ఊసేనాప్ప, జి శ్రీనివాస్ లు, డి రాఘవేంద్ర, నర్సింహా రెడ్డి,కరిమనే తిమ్మప్ప,సచిన్ బాట్, బీజేవైఎం నాయకులు సుమంత్,స్థానిక నాయకులు శంక్రప్ప, శరణప్ప, డీకే కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



# ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు భద్రత కల్పించాలి - నాయబ్ తహసీల్దార్ పల్లకొండ రవి

**నెక్కొండ 17 ఏప్రిల్ నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్, పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆర్డీవో కె రామకృష్ణ కు వినతులతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్ కేంద్రాల్లో జేఏసీ ప్రతినిధులు వినతిపత్రాలను అందించారు. ఈ సందర్భంగా నెక్కొండ మండల తహసీల్దార్ వేముల రాజు కుమార్ కు డిప్యూటీ తహసీల్దార్ పల్లకొండ రవి సమక్షంలో రెవెన్యూ కార్యాలయం సిబ్బంది వినతి పత్రమును అందజేశారు. ఈ సందర్భంగా పల్లకొండ రవి మాట్లాడుతు ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలనే లక్ష్యంతోనే జేఏసీ ఆధ్వర్యంలో కార్యచరణకు పూనుకున్నామన్నామని, గతంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన అనేక సమస్యలలో కొన్నింటిని పరిష్కరించినప్పటికీ, దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోందని అన్నారు. ప్రభుత్వం ప్రధానంగా జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ క్లియర్ చేయడంతో పాటు హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలని, సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని అన్నారు. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి ఆ తర్వాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలనీ ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను కూడా విడుదల చేయాలని, గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఎల సమస్యలను పరిష్కరించడంతో పాటు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్



ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల జేపీసీ భాగస్వామ్య ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సీనియర్ సహాయకులు శ్యామ్, ఎఅర్ఐ సుధారాణి, జూనియర్ సహాయకులు రాజేష్, జిపివోలు అశోక్, కొమ్మాలు, మధు, శ్రీను, ప్రభంజన్ ఇతరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో తల్లి-శిశు పరస్పర సంభాషణ గురించి అవగాహన

**వెల్గటూర్ ఏప్రిల్17 (నేషనలిస్ట్ వాయిస్)**

ఈనెల తొమ్మిదో తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహిస్తున్న టువంటి పోషణ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా వెల్గటూర్ సెక్టార్ వన్ పరిధిలో ఉన్న మొక్కట్రావుపేట అంగన్వాడీ సెంటర్లో ఈరోజు సర్పంచ్ కుస లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన తల్లి–శిశు పరస్పర సంభాషణ ప్రదర్శన మరియు ఆటలు–ఆధారిత అభ్యసన ప్రదర్శనల గురించి అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో సెక్టార్ సూపర్వైజర్ స్వప్న మాట్లాడుతూ తల్లులు పిల్లలు యొక్క భాషా నైపుణ్యాలను పెంపొందించాలని వారితో మాట్లాడుతూ వాళ్ళని తిరిగి మాట్లాడే విధంగా ప్రేరేపించాలని చెప్పడం జరిగింది. పోషకాహారం అందిస్తూ పిల్లలకు శారీరక మానసిక పెరుగుదలకు తల్లిదండ్రులు సంరక్షకులు కృషి చేయాలని తెలియజేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ తరాళ్ళ మమత, వార్డు సభ్యులు, కార్యదర్శి కవిత, ఆశ వర్కర్ ప్రేమలత పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్ జయ లక్ష్మి, ఆయమ్మ పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత!! నియమాలు పాటిద్దాం ప్రాణాలను కాపాడుకుందాం!!

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి.. ప్రాణాలు పోతే తిరిగిరావు : ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(ఐజీ) డాక్టర్ గజరావు భూపాల్!!

గోల్డెన్ అవర్ సహాయంపై అవగాహన పెంచుకోండి.. రోడ్డు ప్రమాద మరణాలను తగ్గిద్దాం!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రసన్నది**

రహదారి పైకి వచ్చే ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలను పాటించి క్షేమంగా ఇంటికి చేరుకునేలా అవగాహన కల్పించడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్' కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని ఐజి గజరావ్ భూపాల్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా కొత్తకోట పట్టణంలోని ఏటీఆర్ ఫంక్షన్ హాల్ లో రోడ్డు భద్రత నియమాలపై, అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులకు చేయాల్సిన గోల్డెన్ హవర్ రెస్పాన్స్ పై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐజి గజరావు భూపాల్, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, నారాయణపేట ఎస్పీ వినీత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన డ్రైవర్లకు, విద్యార్థులకు, ప్రజలకు జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆసుపత్రికి తరలించడానికి ముందు మొదటి క్షణాల్లో (గోల్డెన్ అవర్) స్పందించాల్సిన తీరుపై అవగాహన కల్పించారు. అదేవిధంగా సి పి ఆర్ చేయడం పైన కూడా అవగాహన కల్పించారు. అదేవిధంగా ఈ ఫంక్షన్ హాల్ లో డ్రైవర్లకు ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని ముఖ్య అతిథులు సందర్శించి పరిశీలించారు. ప్రతి ఒక్కరిని ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు కార్యక్రమానికి విచ్చేసిన డ్రైవర్లకు రోడ్డు భద్రతపై పలు కీలక సూచనలు చేశారు. ఐజి మాట్లాడుతూ రహదారి పైకి వచ్చే ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలను పాటించి క్షేమంగా ఇంటికి చేరుకునేలా అవగాహన కల్పించడమే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'అరైవ్ అలైవ్' కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక 50 శాతం మృత్యువాత చెందుతున్న వారు ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారే అని తెలిపారు. కాబట్టి ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. కార్లలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలియజేశారు. దాదాపు దేశంలో జరుగుతున్న ప్రమాదాల్లో ఎక్కువ శాతం మరణిస్తున్న వారిలో 18 నుంచి 40 ఏళ్లలోపు వారేనని, యుక్త వయసు గలవారు రోడ్డు ప్రమాదాల్లో మరణించకుండా కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. జిల్లాలో అత్యధిక దూరం ప్రయాణించేవారు తప్పనిసరిగా బైక్లపై ప్రయాణించకుండా ఇతర మార్గాలని ఎంచుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా ప్రమాదాలు అత్యధికంగా జరిగే ప్రదేశాలను గుర్తించి తగు చర్యలను తీసుకోవాలని ఐజి తెలియజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారి భద్రత నియమాలను పాటించడం అత్యంత ముఖ్యమని ప్రతి ఒక్కరూ రహదారిపై ప్రయాణించేటప్పుడు హెల్మెట్ ధరించడంతోపాటు, కారులో ప్రయాణించే వారు అయితే సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలియజేశారు. జిల్లాలో గత నాలుగు నెలల్లో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇప్పటికే 20 కి పైగా మనుషులు దుర్మరణం చెందారని ఇది అత్యంత బాధాకరమని తెలిపారు. రాంగ్ రూట్లో ప్రయాణించడం సరైన పద్ధతి కాదని, సరైన మార్గంలో





ప్రయాణించి క్రమశిక్షణగా నడుచుకోవాలి అన్నారు. ఏవైనా రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ఆసుపత్రికి తరలించే ముందు మొదటి క్షణాల్లో క్షతగాత్రులకు చేయాల్సిన సహాయం పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. అలా చేసిన వారికి ప్రభుత్వం కూడా నగదు బహుమతి అందిస్తుందని తెలిపారు. ఎస్పీ వినీత్ మాట్లాడుతూ దేశంలో సంవత్సరానికి 5 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగితే, అందులో 1.2 లక్షల మంది మృతి చెందుతున్నారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ హవర్లో క్షతగాత్రులకు చేయాల్సిన సహాయం చేస్తే మృతుల సంఖ్య చాలా వరకు తగ్గుతుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు గోల్డెన్ అవర్ లో చేయాల్సిన సహాయం పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీలు బాలాజీ నాయక్, వెంకటేశ్వర్లు, కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, వైస్ చైర్పర్సన్ పల్లవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, ఇతర పోలీసు అధికారులు, డ్రైవర్లు విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన విశ్వబ్రాహ్మణ కమిటీ ఎన్నిక

**ఆత్మకూర్ నేషనలిస్ట్ వాయిస్ సెప్టెంబర్ 17**

ఆత్మకూర్ నీరుకుళ్ల విశ్వబ్రాహ్మణ సంఘ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది ఎన్నికల్లో నూతన విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులుగా పొనుగోటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు ఉప్పునూతల కోటిలింగాచారి, కోశాధికారి పొనుగోటి శ్రీనివాస్, లను ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని బ్రహ్మంగారి యొక్క కాలజ్ఞానం గురించి ప్రజలకు తెలియజేయుటకు కృషి చేస్తానని చెప్పడం జరిగింది అనంతరం గతంలో నిర్వహించిన మాజీ అధ్యక్షులను ఉపాధ్యక్షులను వినోద్ఆచార్య అన్నమాచారి లను సన్మానించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



# రాందేవ్ రెడ్డి స్మారక టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతుల ప్రదానం

**పెబ్బేరు, ఏప్రిల్17 నేషనలిస్ట్ వాయిస్**

కంచిరాపల్లి గ్రామంలో కీర్తిశేషులు రాందేవ్ రెడ్డి స్మారక టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ గత వారం రోజులుగా నిర్వహించడం జరిగింది. ఇందులో దాదాపు 40 టీమ్స్ పాల్గొనడం జరిగింది. అందులో ప్రతిభ కనబరిచి వనపర్తి వారియర్స్ మరియు కంచిరావుపల్లి జట్లు ఫైనల్ కు చేరాయి. ఇరు జట్లు తలపడగా ఫైనల్ లో కంచిరావుపల్లి జట్టుపై వనపర్తి జట్టు విజయం సాధించింది. విజేతలకు రన్నర్స్ కు ప్రైజ్ మనీ అందించడం జరిగింది. విన్నర్స్ మొదటి బహుమతి 35,000/- వేల నగదు వనపర్తి జిల్లా శాసనసభ్యులు తూడిమేగా రెడ్డి, రెండవ బహుమతి 20000/- వేల రూపాయలు తెలంగాణ క్రీడ శాఖ మంత్రి శివసేన రెడ్డి దాతలుగా ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా కంచరపల్లి గ్రామ సర్పంచ్ అరుణ జైపాల్ రెడ్డి, ఉప సర్పంచ్ అశోక్ గౌడ్, పెబ్బేరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యం. రాజేష్, గ్రామ వార్డు మెంబర్లు గ్రామ క్రీడాకారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.






# హైదరాబాద్‌కు ఉద్యమ కారుల పిలుపు

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 17 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

కాల్వ శ్రీరాంపూర్ మండలానికి చెందిన ఉద్యమ కారులు భారీ సంఖ్యలో హైదరాబాద్‌లోని మర్రి కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న సమావేశానికి హాజరుకావాలని జిల్లా ఉపాధ్యక్షుడు డా జనగామ రవి, మాజీ ఎంపీ టీ.సీ. ఒక ప్రకటనలో కోరారు. ఉద్యమ బలాన్ని మరింత పెంపొందించేందుకు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించేందుకు ఈ సమావేశం కీలకమని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా శ్రీరాంపూర్ మండలం కార్యదర్శి కాసర్ల సాగర్ రెడ్డి, కొండీళ్ళ రాజేశం, నాగిరెడ్డి లింగయ్య, చిగుర్ల విశ్వనాథం, తంగళ్ల పెల్లి సతీష్ కుమార్, ఉయ్యాల ఓదెలు తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యమ లక్ష్యాల సాధనకు ఐక్యత ఎంతో ముఖ్యమని, అందరూ కలిసికట్టుగా పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని నాయకులు పునరుద్ఘాటించారు. ఈ సమావేశం ద్వారా ఉద్యమ దిశా నిర్దేశం స్పష్టమవుతుందని, తద్వారా భవిష్యత్ పోరాటాలకు బాటలు వేయబడతాయని తెలిపారు.



# దళిత రత్నకు ఘన సత్కారం

**పెద్దపల్లి జిల్లా: ఏప్రిల్ 17 నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి:**

డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కాల్వశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన దంతెనపల్లి చిన్న స్వామిని గ్రామంలో ఘనంగా సత్కరించారు. దళిత సమాజానికి చేసిన సేవలకు గాను రాష్ట్రస్థాయిలో "దళిత రత్న" బిరుదు అందుకున్న చిన్న స్వామిని గ్రామ సర్పంచ్ బంగారి రమేష్ శాలువా కప్పి, పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి చిన్న స్వామి చేస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకోవడం గ్రామానికి గర్వకారణమని మాజీ సర్పంచ్ మాదాసు సతీష్ అభినందనలు తెలిపారు. గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిన చిన్న స్వామి మరిన్ని ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి సుధాకర్, వార్డ్ సభ్యులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సొన్నయిటెంకం శివరామకృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, కొంతం రఘు, కల్వల స్వామి, ప్రేమ్ సాగర్, నిమ్మల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు భారీగా హాజరై చిన్న స్వామికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ జయంతి వేడుకలు ఉత్సాహంగా నిర్వహించగా, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సమాజంలో సమాన హక్కులు సాధించేందుకు అంబేద్కర్ చూపిన మార్గం అందరికీ ప్రేరణగా నిలుస్తుందని పలువురు నాయకులు పేర్కొన్నారు.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656